పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం


Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 168 గురువారం 2-4-2026 పేజీలు 12 వెల 5/-

## ఎల్డీఎఫ్‌కు ఓటేస్తే

# బీజేపీకి వేసినట్లే

## కేరళలో సీఎం రేవంత్ ఎన్నికల ప్రచారం



మోహన్‌లాల్ పంచ్ డైలాగ్‌తో సీఎం పినరయి విజయన్‌కు సెటైర్

నరేంద్ర మోదీ, విజయన్‌లను ఓడిస్తేనే మంచి రోజులని వ్యాఖ్య

హస్తానికి ఓటేస్తే పాత కేరళను చూపిస్తామని రేవంత్‌రెడ్డి హామీ

ఎర్నాకుళం రోడ్ షోలో పొంగులేటి

**హైదరాబాద్, ఏప్రిల్ 1 మీడియా టుడే**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేరళ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ హోదాలో కేరళ వెళ్లిన రేవంత్ రెడ్డి... 'నీ పో మోనే విజయా..!' (విజయన్ నువ్వు దిగిపో) అంటూ ప్రముఖ సినీనటుడు మోహన్‌లాల్ పంచ్ డైలాగ్‌ను సీఎం పినరయి విజయన్‌కు అన్వయించి పలికి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. కేరళలోని నేమం సహా పలు నియోజకవర్గాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన రేవంత్ రెడ్డి.. ఎల్డీఎఫ్‌కు ఓటు వ్యస్త బీజేపీకి వేసినట్లేనని పేర్కొన్నారు. ఢిల్లీ కమ్యూనలిస్టు ప్రధాని మోదీ.. తిరువనంతపురం కమ్యూనిస్టు పినరయి విజయన్‌ను ఓడిస్తేనే కేరళకు మంచిరోజులు వస్తాయన్నారు. కేరళలో ఎల్డీఎఫ్, బీజేపీ మధ్య ఒప్పందాలు ఉన్నాయని, మోదీ, విజయన్‌లవి భిన్న భావజాలాలైనా భావాలు మాత్రం ఒక్కటేనని వ్యాఖ్యానించారు. నేమం నియోజకవర్గంలో యూడీఎఫ్ అభ్యర్థి కేఎస్ శబరీనాథన్ తరపున పూంథురలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ, ఆర్ఎస్ఎస్ను కేరళలోకి రానీయకుండా లక్ష్మణ రేఖ గిసింది యూడీఎఫ్ అన్నారు. కేరళలో జాతీయ రహదారులు సహా పలు అభివృద్ధి పనులు నిలిచిపోయినా సీఎం పినరయి విజయన్ ఎందుకు నోరు మెదపట్లేదని ప్రశ్నించారు. కేరళ ప్రజలు బీజేపీ, ఎల్డీఎఫ్‌కు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బీజేపీ, సీపీఎంల మధ్య రహస్య అవగాహన ఉందని, అందుకే సీపీఎం వాళ్లపై ఎటువంటి కేసులూ ఉండవని ఆరోపించారు. దేశంలోని ప్రతిపక్ష నేతలను ఈడీ, సీబీఐలతో వేధించే బీజేపీ ప్రభుత్వం.. విజయన్ సర్కారుపై మాత్రం ఈగ వాలనీయట్లేదన్నారు. బీజేపీ, ఎల్‌డీఎఫ్ బయటకు పోటీ పడుతున్నట్టు కనిపించినా, అది ఉత్తుత్తి పోటీనేనన్నారు. కేరళ సమగ్రాభివృద్ధి యూడీఎఫ్ లక్ష్యమన్నారు. విద్యావంతులైన ఎందరో మలయాళీలు స్థానికంగా ఉపాధి అవకాశాలు లేక విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారని.. వారికి స్థానికంగా ఉపాధి కల్పించే పరిశ్రమలు లేవని అన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో పాటు కేరళ సమగ్రాభివృద్ధికి యూడీఎఫ్ ప్రణాళికలు రచిస్తోందని సీఎం రేవంత్ తెలిపారు. హస్తం పార్టీకి ఓటేస్తే పాత కేరళం ఏమిటో మళ్లీ చూపిస్తామని హామీ ఇచ్చారు. డెవలప్‌మెంట్ విత్ డిగ్నిటీతో ముందుకు వెళుతున్నామని సీఎం తెలిపారు. శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సామాజిక ప్రగతి, అభివృద్ధి, అక్షరాస్యతలో కేరళ ఎప్పటినుంచో దేశానికే ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందంటే.. అందుకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో జరిగిన కృషే కారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారు

**25న కొత్త పార్టీని ప్రకటిస్తాం.. ఆ రోజు చేరికలుండవు**

**సీఎం బీఆర్ఎస్ భుజాన తుపాకీ పెట్టి పొంగులేటిని కాల్చారు: కవిత**



**హైదరాబాద్, ఏప్రిల్ 1 మీడియా టుడే**
రావణాసురుడు ఉండటం వల్లే రాముడికి, శకుని ఉండటం వల్లే కృష్ణుడికి గుర్తింపు దక్కిందని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆసక్తికరంగా స్పందించారు. కేసీఆర్‌ను రావణుడిగా చెప్పిన రేవంత్, శకుని ఎవరో మాత్రం చెప్పలేదని పేర్కొన్నారు. జాగృతి కార్యాలయంలో మీడియాతో కవిత ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. తనను తాను మహాభారతంలోని బర్బరీకుడి పాత్రతో రేవంత్ పోల్చుకున్నారని, ఇది తనకు నవ్వు తెప్పిస్తోందని, బర్బరీకుడి మాదిరిగా రేవంత్ చేసిన త్యాగం ఏమిటో తెలియడం లేదని ఎద్దేవా చేశారు. ఈనెల 25న కొత్త పార్టీ ప్రకటన ఉంటుందని చెప్పారు. పార్టీ ఎజెండా, ప్రజలకు ఏం చేయదల్చుకున్నామో అదేరోజు వివరిస్తామని చెప్పారు. ఆ రోజు పార్టీలో చేరికలు ఉండవని పేర్కొన్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు తనతో టచ్‌లో ఉన్నారన్నారని.. వారి పేర్లు సమయం వచ్చినప్పుడు తానే వెల్లడిస్తానని చెప్పారు. మాజీ మావోయిస్టులు కూడా పార్టీలోకొచ్చి సేవలందిస్తారని పేర్కొన్నారు. కొత్తపార్టీ ప్రకటనకు ముందు ఉమాభారతి లాంటి కొందరు జాతీయస్థాయి నేతలను కలిసి ఆశీర్వాదం తీసుకుంటానని వెల్లడించారు.

## మీ సేవా చార్జీల భారీ పెంపు

**సవరించిన ధరలు తక్షణమే అమల్లోకి..**

హైదరాబాద్, ఏప్రిల్ 1 మీడియా టుడే


రాష్ట్రంలో మీ సేవ కేంద్రాల్లో అన్ని సేవల ధరలను ప్రభుత్వం భారీగా పెంచింది. ఆయా సేవలపై 18 శాతం జీఎస్టీని ఇకపై వినియటరీగదారులే చెల్లించాల్సి ఉంటుంది. ఈ మేరకు ఐటీ, ఎలక్ష?ట్రనిక్స్, కమ్యూనికేషన్స్ శాఖ జీవో నంబర్ 1ని విడుదల చేసింది. ఈ సవరించిన ధరలు తక్షణమే అమల్లోకి వచ్చినట్లు ప్రభుత్వం స్పష్టం చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. క్యాటగిరీ-ఏ కింద సేవలకు వసూలు చేసే రుసుం గతంలో రూ.35గా ఉండగా.. ప్రస్తు తం రూ.62కు పెంచారు. ఈ క్యాటగిరీలో అడంగల్, పహాణీ, జనన ధ్రువీకరణ పత్రం ప్రింట్ వంటి తక్షణ సేవలున్నాయి. ఇక క్యాటగిరీ-బీ సేవల చార్జీలు గతంలో రూ.45 ఉండగా.. రూ.80కి పెరిగాయి. ఇందులో కుల, ఆదాయ, నివాస, జనన, మరణ ధ్రువీకరణ, భూభారతి ఈ-కేవైసీ, కొత్త విద్యుత్తు కనెక్షన్ దరఖాస్తు వంటి సేవలున్నాయి. అలాగే ప్రింట్ల విషయానికొస్తే.. మొదటి నాలుగు పేజీల తర్వాత ఇచ్చే ప్రతి పేజీకి వసూలు చేసే స్కానింగ్, ప్రింటింగ్ చార్జీలు కూడా పెంచారు. ఇప్పటివరకు రూ.2 ఉండగా.. దాన్ని 2.50కి పెంచారు.

## అమెజాన్‌పై దాడి

**అన్నంతపనీ చేసిన ఇరాన్..**


**అమెరికన్ టెక్ కంపెనీ లక్ష్యంగా క్షిపణులు**

- బహ్రెయిన్‌లో డేటా సెంటర్ ధ్వంసం
- మస్క్ 'స్టార్ లింక్'నూ టార్గెట్ చేస్తామని హెచ్చరిక
- గల్ఫ్‌లోని వివిధ ప్రాంతాలపైనా దాడులు
- ఖతార్ తీరంలో చమురు ట్యాంకర్‌కు నిప్పు
- కువైట్ విమానాశ్రయంలో అంటుకున్న ఇంధన ట్యాంకులు.. ఇజ్రాయెల్‌పైనా దాడులు
- ఇరాన్, లెబనాన్‌పై విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్



**దుబాయ్, ఏప్రిల్ 1 మీడియా టుడే**
అన్నట్టుగానే అమెరికా టెక్ కంపెనీలు, అమెరికన్ కంపెనీల భాగస్వామ్యమున్న గల్ఫ్ సంస్థలపై ఇరాన్ దాడులకు దిగింది. బుధవారం బహ్రెయిన్‌లోని అమెజాన్ క్లౌడ్ కంప్యూటింగ్ డేటా సెంటర్‌పైకి క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించింది. భారీ పేలుళ్లతో డేటా సెంటర్‌కు మంటలు అంటుకున్నాయి. దీనితో ఈ సెంటర్ వేదికగా అందుతున్న అమెజాన్ క్లౌడ్ కంప్యూటింగ్ సేవలు నిలిచిపోయాయి. అయితే ఏ స్థాయిలో నష్టం జరిగింది, సిబ్బంది ఎవరైనా గాయపడ్డారా అన్న వివరాలు బయటికి రాలేదు. గూగుల్, యాపిల్ సహా అమెరికా టెక్ కంపెనీలను లక్ష్యంగా చేసుకుంటామని.. వాటిలోని ఉద్యోగులు వెంటనే ఆఫీసులను వదిలి వెళ్లిపోవాలని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) హెచ్చరించిన మరునాడే ఈ దాడి జరగడం గమనార్హం.

# అమరావతికి జై..



## రాజధాని బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**లోక్‌సభలో దాదాపు 2 గంటలు చర్చ**

**18 మంది ఎంపీల ప్రసంగం**

**జగన్ తీరును ఎండగట్టిన సభ్యులు**

**మూజువాణి ఓటుతో సభ ఆమోదం**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1 మీడియా టుడే**
జగన్ ఐదేళ్ల పాలనలో అంధకారంలో పడిన అమరావతి భవిష్యత్ ఇక దేదీప్యమానంగా ప్రకాశించేందుకు మార్గం సుగమమైంది. ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ కేంద్రం ప్రవేశపెట్టిన రాష్ట్ర పునర్విభజన చట్ట సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. 2024 జూన్ 2 నుంచి అమరావతిని రాష్ట్ర రాజధానిగా చట్టం ద్వారా గుర్తిస్తున్నట్లుగా ఈ బిల్లులో పేర్కొన్నారు. దానితోపాటు రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (సీఆర్‌డీఏ) రాజధానిగా నోటిపై చేసిన ప్రాంతమంతా అమరావతి పరిధిలోకి వస్తుందని తెలిపారు. కేంద్ర హోం శాఖ సహాయమంత్రి నిత్యానంద రాయ్ బుధవారం ప్రవేశపెట్టిన ఈ బిల్లుపై దాదాపు రెండు గంటలపాటు చర్చ జరిగింది. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ సహా 11 పార్టీలకు చెందిన 18 మంది ఎంపీలు ఇందులో పాలుపంచుకున్నారు. బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించిన వైసీపీ ఎంపీలు సభ నుంచి వాకౌట్ చేశారు. ఆ తర్వాత బిల్లును మూజువాణి ఓటుతో సభ ఆమోదించింది. గురువారం రాజ్యసభ ముందుకు ఈ బిల్లు రానుంది. అక్కడ ఆమోదం పొందడం కూడా లాంఛనమే. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం లభించగానే చట్టరూపం దాలుస్తుంది. 2014 ఫిబ్రవరి 18న లోక్‌సభలో తీవ్ర గందరగోళం, వాగ్యుద్ధాలు, ఎంపీల పరస్పర దాడులు, తోపులాటలు, పెప్పర్ స్ప్రే ప్రయోగాల మధ్య రాష్ట్ర పునర్విభజన బిల్లు-2014ను ఆమోదించిన నాటి దృశ్యాలకు భిన్నంగా.. సదరు చట్ట సవరణ బిల్లుపై బుధవారం చాలా ఆహ్లాదకరమైన వాతావరణంలో చర్చ జరిగింది. ఆమోదమూ లభించింది. వైసీపీ లోక్‌సభా పక్ష నేత మిథున్‌రెడ్డి వ్యాఖ్యలను టీడీపీపీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు.. బీజేపీ ఎంపీ సీఎం రమేశ్‌ను మిథున్‌రెడ్డి అడ్డుకునేందుకు చేసిన ప్రయత్నాలు తప్ప.. బిల్లుపై చర్చ, ఆమోదానికి ఎటువంటి అంతరాయం కలుగలేదు. కాంగ్రెస్, ఇతర ఇండీ కూటమి పార్టీలు, ఎన్‌డీఏ పార్టీలన్నీ ముక్తకంఠంతో అమరావతి రాజధానికి చట్టబద్ధతను స్వాగతించాయి. వైసీపీ ఒక్కటే వ్యతిరేకించింది. రాజధానికి భూములిచ్చిన రైతుల ప్రయోజనాలకు బిల్లులో ప్రాధాన్యం లేదని మిథున్‌రెడ్డి అన్నారు. దానిని ఓటింగ్‌కు పెట్టినప్పుడు ఆయనతోపాటు మిగతా ముగ్గురు వైసీపీ ఎంపీలు వైఎస్ అవినాశ్‌రెడ్డి, తనూజారాణి, ఎం.గురుమూర్తి వాకౌట్ చేశారు.

**జగన్‌ను ఎండగట్టిన కూటమి ఎంపీలు**
చట్టబద్ధత చట్టసవరణ బిల్లును ఆమోదించే క్రమంలో జగన్‌ను తీవ్రంగా ఎండగట్టేందుకు వచ్చిన అవకాశాన్ని టీడీపీ, బీజేపీ, జనసేన సభ్యులు పూర్తిగా వినియోగించుకున్నారు. బిల్లుపై చర్చను ప్రారంభించిన కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్.. తాను అమరావతి భూమిపుత్రుడిగా మాట్లాడుతున్నానన్నారు. మూడు రాజధానుల పేరుతో జగన్ వికృత క్రీడను తీవ్రంగా విమర్శించారు. అమరావతి రైతులపై ఆయన చేసిన దాడులు, ముఖ్యంగా మహిళా రైతులకు జరిగిన అవమానాలను కళ్లకు గట్టినట్లు వివరించారు. ఆడబిడ్డల కన్నీటి చుక్కలే జగన్ పతనానికి కారణమని టీడీపీ సభ్యుడు క లిశెట్టి అప్పలనాయుడు అన్నారు. చంద్రబాబు ప్రారంభించిన రాజధానిని.. జగన్ ప్రభుత్వం రహదారులు సహా విధ్వంసం చేసిన తీరును బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ వివరించారు. ఐదేళ్లపాటు జరిగిన దోపిడీ, దౌర్జన్యాలు, విధ్వంస కాండ, లిక్కర్ మాఫియా అకృత్యాలను సభ దృష్టికి తెచ్చారు.



**వాణిజ్య సిలిండర్‌పై**

## మళ్లీ బాదుడు

**రూ.195.50 మేర పెంచిన చమురు సంస్థలు**

**రూ.2,320కి చేరుకున్న కమర్షియల్ సిలిండర్ ధర**

**పెరిగిన విమాన ఇంధన ధరలు.. విమానయానం ప్రియం**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1: మీడియా టుడే**
వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధర మరోసారి పెరిగింది. 19 కిలోల సిలిండర్ ధరను రూ.195.50 మేర పెంచుతూ ప్రభుత్వరంగ చమురు సంస్థలు బుధవారం నిర్ణయం తీసుకున్నాయి. దీంతో హైదరాబాద్‌లో సిలిండర్ ధర పన్నులు కలుపుకొని రూ.2,320కి చేరుకుంది. ప్రీమియం, బ్రాండెడ్ పెట్రోల్, డీజిల్ ధరలను కూడా చమురు కంపెనీలు పెంచాయి. ఢిల్లీలో ప్రీమియం పెట్రోల్(ఎక్స్‌పీ 100) ధరను లీటరుకు రూ.11 పెంచడంతో రూ.160కి చేరుకోగా, ఎక్స్‌ట్రాగ్రీన్ డీజిల్ ధర లీటరుకు రూ.1.50 పెరిగి రూ.92.99కి చేరింది. విమాన ఇంధన (ఏటీఎఫ్) ధర 114 శాతం పెరిగి కిలో లీటరుకు రూ.2.07 లక్షలకు చేరుకుంది. అయితే, ఇది అంతర్జాతీయ విమాన సర్వీసులకే వర్తిస్తుంది. దేశీయ సర్వీసులకు ఇంధనం ధర పెంపును 8.5 శాతానికే పరిమితం చేశారు. వాటికి కిలోలీటరు ఇంధనం ధర రూ.1,04,927కి పెరిగింది. ఇక సాధారణ పెట్రోల్, డీజిల్, గృహ వినియోగ ఎల్‌పీజీ సిలిండర్ ధరల్లో ఎటువంటి మార్పులు లేవు. పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో.. సహజవాయువు దిగుమతులపై నీలినీడలు కమ్ముకున్నాయి.

దీంతో మార్చి 1వ తేదీన వాణిజ్య సిలిండర్ ధరను రూ.114 మేర పెంచారు. మార్చి 7న 14.2 కిలోల గృహవినియోగ సిలిండర్ ధరను రూ.60 మేర పెంచిన విషయం తెలిసిందే. కాగా, విమాన ఇంధనం ధర పెంపుతో దేశీయ, అంతర్జాతీయ సర్వీసుల మీద అదనపు ఇంధన రుసుం వసూలు చేయనున్నామని, ఇది కనిష్ఠంగా రూ.250 నుంచి గరిష్ఠంగా రూ.10 వేల వరకు ఉంటుందని ఇండిగో సంస్థ ప్రకటించింది. విమాన టికెట్ల ధరలు ఈ మేరకు పెరగనున్నాయి. యుద్ధం నేపథ్యంలో ఇప్పటికే ఇండిగో సంస్థ ప్రయాణికుల నుంచి ఇంధన రుసుం వసూలు చేస్తోంది. ప్రస్తుత పెంపు దీనికి అదనం. ఇతర విమానయాన కంపెనీలు కూడా టికెట్ల రేట్లు పెంచే అవకాశం ఉంది.

# కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయం వద్ద చలువ పందిళ్ళు కూలి సుమారు15 మంది భక్తులకు గాయాలు



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 01 :**
హనుమాన్ విజయోత్సవం సందర్భంగా కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయానికి హనుమాన్ భక్తులు వివిధ గ్రామాల నుంచి భారీగా తరలివచ్చారు . ఆలయ అధికారులు ఎండాకాలం సందర్భంగా ముందస్తు జాగ్రత్తగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చలువ పందిళ్లు మరియు తాగునీరు , వసతి సౌకర్యాలు చేపట్టాల్సి ఉండగా నాసిరకంగా పందిల్లు వేశారు . భక్తులు అధిక సంఖ్యలో రాగా అకస్మాత్తుగా పందిళ్లు కూలిపోయాయి. దాదాపు హనుమాన్ భక్తులకు 15 మంది దాకా గాయాలయ్యాయి. ఈ హఠాత్పరిమానానికి భక్తులంతా భయభ్రాంతులకు లోనయ్యారు. ప్రతి సంవత్సరం భక్తులు హనుమత్ విజయోత్సవానికి అధిక సంఖ్యలో వస్తారని ఆలయ అధికారులకు తెలిసినా కానీ తూతూ మంత్రంగా సౌకర్యాలు చేసి చేతులు దులుపుకోవడం పట్ల భక్తులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు . భక్తుల భద్రతపై నిర్లక్ష్యం వహించిన ఆలయ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు . ఆలయ అధికారులు ఇప్పటికైనా స్పందించి భక్తులకు తగిన సౌకర్యాలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందని భక్తులు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఖమ్మంలో ఇంటింటికి సిపిఐ

**మీడియా టుడే ఖమ్మం ఆర్సీ**

ఖమ్మం: ఏప్రిల్ 01 నుండి 20 వరకు ఇంటింటికి సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈ రోజు బుధవారం స్థానిక ఖమ్మం నగరంలో టూ టౌన్ ఏరియాలో సిపిఐ ఖమ్మం జిల్లా సమితి మరియు నగర సమితి సభ్యులు బృందం ఇంటింటికి సిపిఐ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, నగర కార్యదర్శి షేక్ జానిమియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. భారత గడ్డపై వందేళ్ళు పూర్తి చేసుకుని దేశాన్ని మతోన్మాద కార్పోరేట్ కబంధ హస్తాల నుండివిముక్తి చేసి సమసమాజ స్థాపనకై వందేళ్లుగా రాజీలేని పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ భారతకమ్యూనిస్టు పార్టీ సి.పి.ఐ అని కొనియాడారు.కార్మిక, రైతు, మహిళ, విద్యార్థి, యువజన తదితర ప్రజాసంఘాలు నిర్మించి వెట్టి చాకిరి విముక్తి కార్మికులను, కర్షకులను దోపిడి నుండి విముక్తి చేయడానికి పోరాటాలు చేస్తున్న పార్టీ సిపిఐ అని తెలిపారు. ఈ శతాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు ఎన్నెన్నో త్యాగాలు ఎంతో మంది అమరవీరుల రక్త తర్పణతో ఎన్నో విజయాలు సాధించి భారత దేశ రాజకీయ చరిత్రలో సిపిఐ తనకంటు ఒక ప్రత్యేక స్థానంసంపాదించుకున్నారు. నిరంకుశ నిజాంను గద్దె దించడానికి సాగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో మూడు వేల గ్రామాలను విముక్తి, 10 వేల ఎకరాల భూమిని పంచిన ఘనమైన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదేనని. ఆ పోరాట స్పూర్తితోనే నేటికి తెలంగాణ అంటే పోరాట గడ్డిగా బాసిల్లుతున్నదని. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో సిపిఐ ప్రత్యేక పాత్ర వహించిందని. దేశంలో అనేక ప్రాంతాలలో దున్నేవాడికి భూమి కావాలని భూ సంస్కరణల కోసం వీరోచిత పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐ దన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ అనుకూల ప్రజా వ్యతిరేఖ విధానాలు అమలు చేస్తు రైతుల హక్కులను కాలరాసే విధంగా మూడు రైతు చట్టాలను తీసుకొచ్చింది.అదేవిధంగా కార్మిక హక్కులను హరించే 4 కార్మిక కొడ్లను విద్య ప్రైవేటీకరణ, ఉద్యోగ అవకాశాలను కల్పించకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ఎత్తేసి, బ్యాంకులు, టెలికామ్, గనులు, చివరకు రక్షణ రంగాన్ని కూడా



ప్రైవేటుపరం చేస్తూ ఆదాని, అంబాని కార్పోరేట్ పెట్టుబడి దారులకు దోచి పెడుతుందన్నారు. ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తూ కాంట్రాక్టు విధానాన్ని అమలు చేస్తున్నది. ఖమ్మం జిల్లాలో గిరిజనుల పోడు భూముల సాధనకై, రైతుల పంటకు కనీస మద్దతు ధర తడిసిన పంటను కోనుగోలు చేయాలని అంగన్వాడి మధ్యాహ్న భోజన కార్మికులు, సివిల్ సప్లై హమాలి, మార్కెట్ హమాలి, మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్, పేయింటర్స్, ఆర్టీసి కాంట్రాక్ట్ వర్కర్స్, ఆర్టీసీ ఎంప్లాయిస్ సమస్యల సాధనకు తీవ్రమైన పోరాటాలు చేసి విజయం సాధించడం జరిగిందన్నారు. నేడు దేశంలో నెలకొన్న పరిస్థితుల్లో కమ్యూనిస్టులు మరింత బలపడాలని వామపక్షప్రజాతంత్ర పురోగామి శక్తులు కోరుకుంటున్నాయని. ఈ నేపథ్యంలో తెలంగాణలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, సిపిఐ టూ టౌన్ ఏరియా కార్యదర్శి జిల్లా కార్యవర్గ సభ్యులు యానాల సాంబశివా రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, వరద నర్సింహారావు, పోటు కళావతి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జ్వాల నర్సింహారావు, ఎఐటియుసి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మినారాయణ, షేక్ చానా, షేక్ సైదా, మాడుగుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఉత్పత్తులకు జాతీయ స్థాయి గుర్తింపు లక్ష్యం: పీఓ రాహుల్

**భద్రగిరి మార్ట్‌తో గిరిజన మహిళలకు ఉపాధి బాట: సేర్ప్ మేనేజర్ భవానీ శంకర్.**




**భద్రాచలం,మార్చి31(మీడియా టుడే):**
భద్రాచలం పట్టణంలో గిరిజన మహిళలు, ఎస్‌హెచ్‌జీ గ్రూపుల మహిళలు తయారు చేసే నిత్యవసర సరుకులకు మార్కెట్ సౌకర్యం కల్పించేందుకు భద్రగిరి మార్ట్ ఏర్పాటు చేసినట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. మధ్య దళారుల జోక్యం లేకుండా మహిళలు నేరుగా తమ ఉత్పత్తులను విక్రయించి ఆదాయం పొందేలా ఈ మార్ట్‌ను ప్రారంభించినట్లు చెప్పారు.బుధవారం సేర్ప్ సీనియర్ మేనేజర్ భవానీ శంకర్ భద్రగిరి మార్ట్‌ను సందర్శించి గిరిజన మహిళలు తయారు చేసిన న్యూట్రిషన్ ఆహార పదార్థాలు, ఆర్గానిక్ ఉత్పత్తులను పరిశీలించారు. ఉత్పత్తుల తయారీ విధానం, నాణ్యతపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు నడుపుతున్న మహిళలకు సరైన మార్కెట్ లేకపోవడం వల్ల వారి ఉత్పత్తులు విక్రయించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఐటిడిఏ ఆధ్వర్యంలో భద్రగిరి మార్ట్ ప్రారంభించి, గిరిజన మహిళలు తయారు చేసే ఆర్గానిక్ బియ్యం, పప్పులు, తృణధాన్యాలు, న్యూట్రిషన్ ఆహార పదార్థాలకు మార్కెట్ కల్పిస్తున్నామని చెప్పారు. మార్ట్‌కు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని పేర్కొన్నారు.సేర్ప్ సీనియర్ మేనేజర్ భవానీ శంకర్ మాట్లాడుతూ గిరిజన మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు ప్రాచుర్యం కల్పించేందుకు తమ సంస్థ తరఫున సహకారం అందిస్తామని తెలిపారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఐటిడిఏను అభినందించారు.మార్ట్‌లో అమ్మకాల విధానం, ప్రజల స్పందనపై సిబ్బందిని అడిగి తెలుసుకున్న ఆయన, ప్రతి కొనుగోలుకు బిల్లులు ఇవ్వాలని, సరుకులు కొరత లేకుండా వెంటనే భర్తీ చేయాలని సూచించారు. అవసరమైతే ముందుగానే గ్రూపులకు ఆర్డర్లు ఇచ్చి సరఫరా కొనసాగించాలని, ప్రజలకు కావాల్సిన ప్రతి వస్తువు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# పేదప్రజల సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం

**-ప్రజాభవన్లో కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్: మీడియా టుడే , ఏప్రిల్ 01 :**
రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలో కొనసాగుతున్న ప్రజా ప్రభుత్వం పేదల కోసమే పని చేస్తున్నదని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం ఎల్ఎండి కాలనీలోని ప్రజాభవన్ లో తిమ్మాపూర్ మండలానికి చెందిన 27 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూకళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేద, మధ్య తరగతి వర్గాలకు కొండంత అండగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ పథకాల ద్వారా లక్షా నూటపదహారు రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. అర్హులైన కుటుంబాలకు ఈ పథకాల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. పేద ఆడ పడచులు పెళ్లిళ్లకు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం పథకాలను అమలు చేస్తున్నదని ఆయన వివరించారు. ఈ పథకాలు పేదలకు ఎంతో లాభదాయకంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల తాహసిల్దార్ కర్ర శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బండారి రమేష్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, మాజీ ఎంపీపీలు శ్రీగిరి రంగారావు,కుంట రాజేందర్ రెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, పొన్నాల సంపత్, గొట్టిముక్కల సంపత్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, పాలు రాము,రమేష్,నరేందర్ రెడ్డి,చింతల తిరుపతి రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రవీందర్ లక్ష్మారెడ్డి, రెవెన్యూ సిబ్బంది ఎం జ్యోతి,ఆర్.రమేష్‌జీపీఓ రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

# అడ్లూరులో ఆగని పాత కక్షలు

**సర్పంచ్ మామ చేతులు ఇరగొట్టిన ఉప సర్పంచ్ వర్గీయులు**

**కోదాడ, ఏప్రిల్ 01 (మీడియా టుడే)-:**



సర్పంచ్ మామని రాత్రిపూట రోడ్డు వెంట కాపు కాసి కళ్ళల్లో కారం కొట్టి రాడ్లు కర్రలతో కొట్టి చేతులు విరగగొట్టిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే మండల పరిధిలోని అడ్లూరు పునరావాస కేంద్రంలో మార్చి 29 నా గ్రామ సభలు లో జరిగిన గొడవలను మనసులో పెట్టుకొని అదే గ్రామానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉప సర్పంచ్ భర్త, వారి వార్డు మెంబర్ ఇతరులు కలిసి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచ్ మామని రాత్రిపూట రోడ్డు వెంట కాపు కాసి కళ్ళల్లో కారం కొట్టి రాడ్లు కర్రలతో కొట్టి చేతులు విరగగొట్టినారని అత్యవసర వైద్యం నిమిత్తం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించామని బాధితుని కుమారుడు తెలిపాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఇద్దర్నీ అదుపులోనికి తీసుకున్నట్లు సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో ఘనంగా చైత్ర పౌర్ణమి యజ్ఞం



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే, ఏప్రిల్ 01 :**
కరీంనగర్ పట్టణంలోని స్థానిక సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో చైత్ర పౌర్ణమి సందర్భంగా పౌర్ణమి యజ్ఞం ఘనంగా నిర్వహించారు. శంకర్ ఆర్యన్ యజ్ఞం గావించగా పాఠశాల కార్యదర్శి కోల అన్నా రెడ్డి, ఎలగందుల శ్రీనివాస్, పులల శ్యామ్, యజ్ఞంలో పాల్గొన్నారు. పౌర్ణమి హిందు సంప్రదాయంలో చాలా పవిత్రమైనదని, పౌర్ణమి రోజున ఆధ్యాత్మిక సాధనలు, పూజలు చేయడం వల్ల గొప్ప ఫలితాలు ఉంటాయని పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్మూరి కరుణాకర్ రావు,గట్టు శ్రీనివాస్, కొత్తూరి ముకుందశీ, గట్టు రాంప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకుళ దేవి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వర్ రావు, తణుకు మహేష్, ఆచార్యులు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శాతవాహన యూనివర్సిటీలో అర్బన్ నక్సలైట్ల అలజడి

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 01 :**



కరీంనగర్ పట్టణం విద్యానగర్లోని శాతవాహన యూనివర్సిటీ పీజీ , పరిశోధక విద్యార్థుల క్యాంపస్ లో అర్బన్ నక్సలైట్లు తిష్టవేశారనే వార్తలు రాగా విద్యార్థుల్లో ఆందోళన నెలకొంది. దీనివల్ల విశ్వవిద్యాలయంలో ప్లేస్మెంట్లు ప్రభావితం అవుతాయని , అలాగే విశ్వవిద్యాలయ ప్రతిష్ట దెబ్బతినే ప్రమాదం ఉందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించాలని, సోదాలు నిర్వహించి అనుమానితుల అడ్మిషన్లను రద్దు చేయాలని , వారికి సహకరించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని లేదంటే యూనివర్సిటీ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా శాతవాహన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ ఉమేష్ కుమార్ కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజన క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలు పూర్తి 80 మంది విద్యార్థుల ఎంపిక

**భద్రాచలం,మార్చి31(మీడియా టుడే):**



గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న క్రీడా పాఠశాలల్లో ఐదవ తరగతిలో ప్రవేశానికి బాల బాలికలకు బ్యాటరీ టెస్టు నిర్వహించి ఎంపిక చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. కిన్నెరసాని, కచేనపల్లి క్రీడా మైదానంలో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన బాలబాలికలకు తొమ్మిది రకాల బ్యాటరీ టెస్ట్ నిర్వహించి కచేనపల్లి క్రీడా పాఠశాల బాలికలు 40 మంది, కిన్నెరసాని క్రీడా పాఠశాల బాలురు 40 మందిని ఎంపిక చేసి ఐదవ తరగతిలో ప్రవేశం కల్పించడం జరిగిందని అన్నారు.ఈ ఎంపికలు దమ్మపేట ఏటీడీవో చంద్రమోహన్, క్రీడల అధికారి గోపాలరావు, ఏ సీఎంఓ రాములు, ఏ ఎస్ ఓ వెంకటనారాయణ, రాంబాబు9 మంది పిడి, పి ఈ టి ల సారధ్యంలో ఈ ఎంపిక పోటీలు నిర్వహించి నిష్ణాతులైన బాలబాలికలను తీసుకోవడం జరిగిందని అన్నారు.కిన్నెరసాని క్రీడా పాఠశాల బాలురు 105 మంది, కచేనపల్లి క్రీడా పాఠశాల బాలికలు 72 మంది ఎంపికలలో పాల్గొనగా అన్ని రకాల టెస్టులు నిర్వహించి 40 మంది చొప్పున రెండు పాఠశాలల్లో కలిపి 80 మందిని ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.

# జంతు ప్రేమతో పశు ఔషధ విరాళం

**ఔషధ దాతృత్వం మూగజీవాలకు ప్రాణదానమే**

**డా; పి పెంటయ్య**




**కోదాడ, ఏప్రిల్ 01 (మీడియా టుడే)-:**
కోదాడ పట్టణం ప్రాంతీయ పశువైద్యశాలలో పశు ప్రాణసంరక్షణ, పశు పోషకులకు చేయూతతో లాభసాటి పశుపోషణ లక్ష్యంగా నిర్వహిస్తున్న పశు ఔషధ బ్యాంక్ సేవలకు ఆకర్షితులైన కోదాడ పట్టణ వాసి నిస్సార్ అహ్మద్, తాను సైతం జంతు ప్రేమలో ముందుంటానని , పశువులకు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగానికి కావలసిన అత్యవసర పశు ఔషధాలను విరాళంగా అందించిన సందర్భంగా వారిని అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య అభినందించారు. దాతల సహకారంతో నిర్వహిస్తున్న పశు ఔషధ బ్యాంక్ సేవలను ఇటీవల జిల్లా కలెక్టర్ సైతం ప్రశంసించారని, నిస్సార్ అహ్మద్ విరాళం విలువైనదని , పశు ఔషధ బ్యాంక్ ద్వారా మూగ జీవాల రక్షణకు సహకరిస్తున్న దాతలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమములో సిబ్బంది రాజు, చంద్రకళ , శివ, సాగర్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి నూతన మండల కమిటీ ఎన్నిక




**( మీడియా టుడేగరిడేపల్లి ఏప్రిల్ 1 )**
అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి గరిడేపల్లి మండల నూతన కమిటీని బుధవారం ఘనంగా ప్రకటించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిన్నపల్లి శీను గురుస్వామి, గరిడేపల్లి అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ వీరమల్ల రమేష్ గురుస్వామి, మండల అధ్యక్షులు తాళ్ల నరేష్ గురుస్వామి ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించి, నూతన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.మండల గౌరవ అధ్యక్షులుగా ఎడవెల్లి వెంకటరెడ్డి, ఎస్. పంతులు, రాజలింగం, సత్యనారాయణ, కర్నే లక్ష్మీనారాయణ, ముత్తినేని సోమయ్య, బచ్చు వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా తాళ్ల నరేష్ గురుస్వామి, ఉపాధ్యక్షులుగా త్రిపురం లక్ష్మారెడ్డి, వీరం రెడ్డి శంబిరెడ్డి, అంజయ్య బాల్తూరి, పరిక వెంకన్న, నరేందర్ గురుస్వామి బాధ్యతలు స్వీకరించారు. ప్రధాన కార్యదర్శులుగా కానుగు మల్లయ్య, చినగాని మహేష్, కార్యదర్శులుగా బండ వెంకటరెడ్డి, బానోత్ రామకృష్ణ, తుమ్మలపల్లి రామంజి, కోశాధికారిగా మన్నెం మట్టా రెడ్డి నియమితులయ్యారు. వీరితో పాటు అనంత శేఖర్, లక్కమల్ల ఉపేందర్, బత్తిని సైదులు, చిలక కాశయ్య తో పాటు 07 మంది కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బండ నర్సిరెడ్డి,కర్నే రామ నర్సిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు. సమితి ఆశయాలకు అనుగుణంగా మండలంలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచారానికి కృషి చేస్తానని నూతన కమిటీ సభ్యులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్చితే సహించము"

**ఎంజీఎన్ఆర్ఈజీఏ బచావో కార్యక్రమానికి శ్రీకారం**


**మహబూబాబాద్ నియోజకవర్గంలో పోస్టర్ ఆవిష్కరణ**



**మహబూబాబాద్, ఏప్రిల్ 01,మీడియా టుడే.**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGA) పేరును మార్చే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే పిలుపు మేరకు నిర్వహిస్తున్న "ఎంజీఎన్ఆర్ఈజీఏ బచావో -- వీబీజీ హటావో" కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ తీర్మానాలు, ఉపాధి హామీ కూలీల సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను కెకేసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి. రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. మురళీ నాయక్, డీసీసీ అధ్యక్షురాలు ఉమా నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, గ్రామీణ పేదల జీవనాధారంగా నిలిచిన ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగించే యత్నాలు ప్రజల మనోభావాలను దెబ్బతీసేవని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం గ్రామీణ కార్మికులకు అండగా నిలుస్తోందని, అలాంటి పథకాన్ని బలహీనపరిచే చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు.అలాగే కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులకు భంగం కలిగించే విధానాలను అమలు చేస్తోందని, కూలీల ప్రయోజనాల కంటే కాంట్రాక్టర్లకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటోందని ఆరోపించారు. గాంధీజీ ఆలోచనలను, గ్రామీణ ఉపాధి హామీ లక్ష్యాలను కాపాడేందుకు ఈ ఉద్యమాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కెకేసీ మైనార్టీ నాయకులు మున్నా జానీ, జిలాని, కె. సముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం.డి. అయూబ్ ఖాన్, కెసముద్రం పట్టణ అధ్యక్షుడు ఎం.డి. రియాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# విభజన హామీలు అమలు చేయాలి

**తెలంగాణకు న్యాయం చేయండి - లోక్‌సభలో కేంద్రాన్ని నిలదీసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలినీఖమ్మం, పాలమూరును పట్టించుకోవాలని భద్రాచలం నుంచి ఆంధ్రా లో కలిసిన నాలుగు గ్రామపంచాయతీలను తిరిగి ఇచ్చేయాలని కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు చేసి, కేటీపీఎస్ విస్తరణ పై దృష్టి సారించాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి పార్లమెంట్లో గళం ఎత్తారు.ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం--2014 అమలుపై ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్‌సభలో బుధవారం అంశాలు లేవనెత్తారు. విభజన సమయంలో తెలంగాణ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. సంస్థాగత, ఆర్థిక, మౌలిక రంగాలకు సంబంధించిన పలు కీలక అంశాలను సభ దృష్టికి తీసుకువచ్చారు.హామీలు కాగితాలకే పరిమితం కావద్దువిభజన చట్టంలో తెలంగాణ అభివృద్ధి కోసం అనేక హామీలు, కట్టుబాట్లు ఉన్నప్పటికీ, వాటి అమలు ఇంకా పూర్తికాలేదని రఘురాం రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ హామీలు కాగితాలకే పరిమితం కాకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు.జాతీయ స్థాయి విద్యాసంస్థలు అవసరంతెలంగాణలో ఎన్ఐటి (ఎన్ ఐ టి), ఐఐఎం (ఐ ఎం ఎం), ఐఐఎస్ఇఆర్ (ఐ ఐ ఎస్ ఈ ఆర్), సెంట్రల్ యూనివర్సిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికే ఉన్న విద్యాసంస్థలను జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్లాలని సూచించారు.పారిశ్రామికాభివృద్ధి, ఐటీ విస్తరణఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధికి కేంద్రం మద్దతు ఇవ్వాలని, హైదరాబాద్ ఇప్పటికే ఐటీ హబ్‌గా ఉన్నందున దాన్ని మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఖమ్మం జిల్లా ప్రస్తావనమహబూబ్‌నగర్, ఖమ్మం వంటి వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి సెక్షన్ 94(2) కింద రావాల్సిన ఆర్థిక తోడ్పాటు ఇంకా పూర్తిగా అందలేదని పేర్కొన్నారు. ఈ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ఎప్పుడు.సెక్షన్ 93 ప్రకారం బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు హామీ ఇంకా నెరవేరలేదని పేర్కొంటూ దీనిపై స్పష్టత ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు.నీటి వనరులపై న్యాయంగోదావరి, కృష్ణా నదులు తెలంగాణలోనే అత్యధికంగా ప్రవహిస్తున్నందున, రెండు రాష్ట్రాల్లో కృష్ణా, గోదావరి నది యాజమాన్య బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించాలని కోరారు. కేటీపీఎస్ కు సంబంధించికేటీపీఎస్ (కె టి పి ఎస్) థర్మల్ పవర్ స్టేషన్‌కు అదనంగా 825 మెగావాట్ల సామర్థ్యాన్ని పునరుద్ధరించాలని సూచించారు.మౌలిక సదుపాయాల అభివృద్ధి రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) కోసం అదనపు నిధులు కేటాయించాలని కోరారు.కొత్తగూడెంకు ఎయిర్ పోర్ట్ కావాల్సిందేవరంగల్‌కు విమానాశ్రయం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, కొత్తగూడెం మరియు ఆదిలాబాద్/పెద్దపల్లి ప్రాంతాల్లో కూడా విమానాశ్రయాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరారు. భద్రాచలం గ్రామాల సమస్యపైరెండో సవరణలో భద్రాచలం అసెంబ్లీ పరిధిలోని నాలుగు గ్రామ పంచాయతీలు ఆంధ్రప్రదేశ్‌లో విలీనం కావడంతో అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆ గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపాలని కేంద్రాన్ని కోరారు.ఏపీ సోదర, సోదరీమణులారాఅది బ్లాక్ డే కాదురెండు రాష్ట్రాల అభివృద్ధికి చక్కటి అవకాశం ఆంధ్రప్రదేశ్ సోదర సోదరీమణులరా.. అని పేర్కొని ప్రత్యేకంగా విన్నపం చేస్తూ... రాష్ట్ర విభజనను ఒక చీకటి రోజుగా చూడవద్దని సూచించారు. ఇది రెండు రాష్ట్రాల అభివృద్ధికి గొప్ప అవకాశమని పేర్కొన్నారు.సమాన న్యాయం చేయాలిఆంధ్రప్రదేశ్‌కు అదనపు నిధులు ఇవ్వడంపై తమకు ఎటువంటి అభ్యంతరం లేదని, అయితే అదే విధంగా తెలంగాణ అభివృద్ధికి కూడా ఈ బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని కేంద్రాన్ని కోరారు. రెండు రాష్ట్రాలు సమానంగా అభివృద్ధి చెందేలా చూడాలని సూచిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

# పూలే అంబేద్కర్ జయంతుల స్ఫూర్తితో కులరహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాలు

**ఏప్రిల్ నెలను మహనీయుల మాసంగా పాటించండి**

**దళిత క్రైస్తవులు ఎస్సి హోదా పై సుప్రీమ్ తీర్పు పున:సమీక్షించాలి**

**కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి - టి. స్కైలాబ్ బాబు**




**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : 78 ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత కూడా ప్రజల మధ్య కులమత వైశమ్యాలు కొనసాగడం విచారకరమని, సాటి మనుషులంతా నాతో సమానమనే సమానత్వ భావనను పెంపొందించడానికి ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా పాటిస్తూ కులరహిత సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు . బుధవారం ఖమ్మం ఎన్ ఎస్ పి క్యాంపు సుందరయ్య భవన్ లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో కులరహిత సాంస్కృతిక ఉత్సవాల సన్నాహక సమావేశం నిర్వహించారు. కెవిపిఎస్ జిల్లాఉపాధ్యక్షులు పాపిట్ల సత్య నారాయణ అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిథిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ ఏప్రిల్ 11 జ్యోతిబాపూలే జయంతి ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతులను పురస్కరించుకొని ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా పాటించాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో కొనసాగుతున్న కులవివక్ష అంటరానితనాన్ని రూపుమాపాలని కులరహిత సాంస్కృతిక ఉత్సవాల ద్వారా ప్రజలలో చైతన్యాన్ని తీసుకురావాలని అయన అన్నారు . తెలంగాణ రాష్ట్రంలో 200 గ్రామాలలో వీడీసీల పేరిట అట్టడుగు తరగతులపై దౌర్జన్యాల కొనసాగుతున్నాయని తక్షణమే ప్రభుత్వం విడిసి లను నిషేదించాలని డిమాండ్ చేశారు .గత పదేండ్ల కాలంలో 143 కులదురహంకార హత్యలు జరిగాయని దళితులు పేదలపైన రోజురోజుకి దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని చెప్పారు. కులరహిత సాంస్కృతిక ఉత్సవాలలో జానపద కళాకారులు డప్పు కళాకారులు వివిధ సాంస్కృతిక రూపాలు హాజరుకావాలని కోరారు.కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ గణాంకాల ప్రకారమే దేశవ్యాప్తంగా నెలకు 10000చొప్పున దళితులపై దౌర్జన్యాలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ దౌర్జన్యాలను అరికట్టడంలో బిజెపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు పైగా వాటిని ప్రోత్సహించే విధంగా బిజెపి విధానాలు ఉన్నాయని చెప్పారు. కేంద్ర బిజెపి సర్కార్ వైఫల్యం వల్ల సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు గ్యాస్ కొరత ఏర్పడిందని తద్వారా విద్యార్థులకు భోజనం వడ్డనా ఇబ్బందిగా మారిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంటకాలు కూడా మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నాయని చెప్పారు గ్యాస్ కొరతకు నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికాతో అంటకాగుతున్న లొంగుబాటు వైఖరి కారణమని చెప్పారుపుట్టుకతో వచ్చే కులం కులవివక్ష అంటరానితనం కొనసాగుతూ మతం మారారనే పేరుతో దళితులకు ఎస్సి హోదా ఉండదని సుప్రీంకోర్టు తీర్పు రావడం దళితులపై ముప్పేట దాడి చేయడమేనని అన్నారు మతకోణంలో తీర్పులు రావడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం అన్నారు రాజ్యాంగంలోని 25 ఆర్టికల్ 15 ఆర్టికల్ ను ఈ తీర్పు అవమానిస్తుందన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం బెంచ్ కి వెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు సుప్రీంకోర్టు తీర్పును పునః సమీక్షించాలని అన్నారు. కులరహిత సాంస్కృతిక ఉద్యమాలలో కుల వివక్ష అంటరానితనాన్ని వ్యతిరేకించే ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కవులు కళాకారులు మేధావులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక సారధి కళాకారులు ఏప్రిల్ మొత్తం కుల వివక్ష అంటరానితనం పై ప్రజల్లో చైతన్యం చేయడానికి ప్రభుత్వమే విస్తృత ప్రచార కార్యక్రమం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు గరికపాటి నరసింహారావు అనే ప్రవచన కర్త పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కోడిగుడ్డు పెట్టడంపై అహంకారపూరిత అవమానకరమైన వ్యాఖ్యానాలు చేశారని తక్షణమే తన వ్యాఖ్యలను ఉపసంహరించి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పథకాన్ని కించపరుస్తూ మాట్లాడిన ఆయనకు పద్మశ్రీ అవార్డును రద్దు చేయాలని డిమాండ్ చేశారు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.మార్చి 20న మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ లో దళితులను భారీ ద్రోహానికి గురి చేసిందని, గత బడ్జెట్లో 40,000 కోట్ల రూపాయల కేటాయిస్తే ఈ బడ్జెట్లో కేవలం 11784 కోట్లు మాత్రమే కేటాయించి 70% నిధులు భారీ కోత విధించి దళితులకు తీరని ద్రోహం చేశారని విమర్శించారు గత బడ్జెట్లో కేటాయించిన వాటిలో 3200 కోట్ల రూపాయలు దారి మళ్లించారని విమర్శించారు. ప్రభుత్వ కేటాయింపులు విడుదల ఖర్చులకు మధ్యల ఎక్కడ పొంతన ఉండటం లేదని అన్నారు. సీఎం ఆపేక్స్ బాడీ సమావేశం నిర్వహించి మొత్తం బడ్జెట్ కేటాయింపులు విడుదల ఖర్చు పైన శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుప్రధాన కార్యదర్శులు ముత్తమాల ప్రసాద్, నందిపాటి మనోహర్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, ప్రముఖ అంబేద్కర్ వాది గుంతేటి వీరభద్రం ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మెరుగు సత్యనారాయణ, పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీనివాసరావు, అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లింగాల రవికుమార్ ,ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి ,జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ,తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస రావు, సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్ నవీన్ రెడ్డి ,ఎండి బషీర్, దక్కలి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కర్నేకంటి రామారావు ,కొలుపుల కుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీర రాఘవులు, డివైఎఫ్ఐ రాష్ట్ర జిల్లా కార్యదర్శి మధు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నామ లక్ష్మీనారాయణ ,వేముల సదానంద్, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము శ్రీను, నకిరేకంటి చిరంజీవి, జిల్లా నాయకులు కర్లకుంట నరేష్ ,ఎస్కె సైదులు, వర కుమార్, పోతరాజు, జార్జి ,పగిడిపల్లి వెంకట్రావు, ఆరెంపుల ఉప్పలయ్య, మేడి భిక్షం ,దాట్ల రాంబాబు, మేడి రవి, సుభాష్, కిరణ్, ఎస్ రాంబాబు, నాగరాజు ,రామనాథం, స్టాలిన్, హెచ్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి నాణ్యమైన విద్యను పొందండి

## మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి



**నేలకొండపల్లి ఏప్రిల్1 మీడియా టుడే**

నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలు, పరిసర ప్రాంతాలలో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు నేలకొండపల్లిలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో చేరాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి అన్నారు. బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి ఆధ్వర్యంలో అధ్యాపకులు 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ప్రచారంలో భాగంగా మండలంలోని ముజ్జుగూడెం గ్రామంలో విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి వాడ తిరుగుతూ కళాశాల యొక్క సౌకర్యాలను వివరిస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ఏకైక మోడల్ డిగ్రీ కళాశాల నేలకొండపల్లి మండలంలోనే ఉందన్నారు. 10 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కళాశాలలో విశాలమైన తరగతి గదులు, సైన్స్, కంప్యూటర్ ల్యాబ్‌లు ఉన్నాయని, విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచేందుకు టాస్క్, కెరీర్ గైడెన్స్, కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సెల్స్ ద్వారా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా కళాశాల ప్రాంగణంలోనే బాలికలకు, బాలురకు వేర్వేరు వసతి గృహాలు ఉన్నాయన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులచే నాణ్యమైన విద్య బోధనను అందించడం జరుగుతుందన్నారు. కళాశాలలో ఉన్న అధునాతన సౌకర్యాలను ఈ ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బొడ్డు వసంతను మర్యాదపూర్వకంగా కలిసి ముజ్జుగూడెం గ్రామంలోని ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులను కళాశాలలో చేర్పించడానికి తమ వంతు కృషి చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, ఇతర అధ్యాపక బృందం, కళాశాలలో చదివే ముజ్జుగూడం గ్రామ విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ సభలు విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ అంకిత్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్01(మీడియా టుడే):** జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అమలు లో భాగంగా గ్రామ సభలను విజయవంతగా నిర్వహించాలి అని జిల్లా కలెక్టర్ అంకిత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గురువారం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు, మున్సిపల్ పట్టణాల్లో వార్డు సభలను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని సభలకు హాజరయ్యే ప్రజలకు తాగునీటి సదుపాయం కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే సభల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను గ్రామ, వార్డు స్థాయిలో ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. ఇందుకోసం ప్రతి శాఖ తమకు సంబంధించిన పథకాలపై సమగ్ర నివేదికలు సిద్ధం చేసి ప్రజలకు వివరించాలని చెప్పారు.సభలు ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా షామియానాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే వైద్య ఆరోగ్య, మహిళా శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించి గర్భిణులు, చిన్నారులకు వైద్య పరీక్షలు చేయాలని సూచించారు.విద్యాశాఖ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని, వ్యవసాయ శాఖ రైతులకు లాభదాయక పంటలు, ఉద్యాన పంటలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఏప్రిల్ 2వ తేదీ నుంచి జిల్లాలో వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్ర మాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు .గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో సభలను విజయవంతం చేయడం ద్వారా ప్రజల సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారం చూపడం ముఖ్య లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ప్రజలు సభలకు సమయానికి హాజరై స్థానిక సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# "మీ పిల్లలకు కూడా ఇలానే భోజనం పెడతారా"

**- పాఠశాలలో జిల్లా కలెక్టర్ అంకిత్ ఆగ్రహం.**

**ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలపై ఆరా తీసిన కలెక్టర్.**

**మండల స్థాయిలోనే సమస్యల పరిష్కారం చేయాలని తహసీల్దార్‌కు ఆదేశం.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్01(మీడియా టుడే):** దమ్మపేట మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం విస్తృత పర్యటన నిర్వహిస్తూ తహసీల్దార్ కార్యాలయం, పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవలు, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, ముఖ్యంగా మధ్యాహ్న భోజన నాణ్యతపై సమగ్రంగా ఆరా తీశారు.మొదటగా దమ్మపేట తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్, కార్యాలయంలోని అన్ని విభాగాలను తనిఖీ చేసి, దరఖాస్తుల పరిష్కార విధానంపై అధికారులను ప్రశ్నించారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి, కుల ధృవీకరణ, ఆదాయ, నివాస ధృవీకరణ, రేషన్ కార్డుల వంటి దరఖాస్తుల పురోగతిని తెలుసుకున్నారు. దరఖాస్తులను నిర్ణీత గడువులోనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. "మీ సేవ" ద్వారా చెల్లించవలసిన రుసుముల వివరాలను కార్యాలయంలో స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు.భూ సమస్యలు, సర్టిఫికెట్ల జారీ వంటి అంశాలు మండల స్థాయిలోనే పరిష్కారం కావాల్సి ఉండగా, ప్రజలు ప్రజావాణి కార్యక్రమానికి ఎందుకు దూర ప్రాంతాల నుంచి రావాల్సి వస్తోందని తహసీల్దార్‌ను ప్రశ్నించారు. సమస్యలను స్థానికంగానే త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రికార్డు రూమ్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో సమావేశమై, విద్యుత్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, వ్యవసాయం, పోలీస్ శాఖల పనితీరును సమీక్షించారు. గ్రామసభల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లు చేయాలని, వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**మెనూ పాటించకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం**

దమ్మపేట తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలను పరిశీలించిన కలెక్టర్,ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న భోజనాన్ని నేరుగా పరిశీలించారు. మెనూ ప్రకారం ఆ రోజు చికెన్ బగారా రైస్ అందించాల్సి ఉండగా, అది అందు బాటులో లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, మెనూ పాటించకపోవడంపై సంబంధిత సిబ్బందిని ప్రశ్నించారు. విద్యార్థులకు అందించవలసిన ఆహారాన్ని ఎందుకు ప్రదర్శించడం లేదని వెంటనే ప్రదర్శించాలని ఆదేశించారు .విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధంగా ఉన్న ఆహారాన్ని స్వయంగా రుచి చూసిన కలెక్టర్, ఆహార నాణ్యతపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "మీ పిల్లలకు కూడా ఇలానే భోజనం పెడతారా?" అని ప్రశ్నిస్తూ వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిల్మేకర్ కూర సరిగా ఉడక పోవడం , రుచి, నాణ్యత లోపించడం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ, విద్యార్థులకు పోషక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారం అందించాలని, భవిష్యత్తులో నిర్లక్ష్యం పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకునే ప్రదేశంలో కుళాయిలకు ట్యాప్‌లు లేకపోవడంతో నీరు వృథాగా పోతున్న పరిస్థితిని గమనించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు.అనంతరం మందలపల్లి క్రాస్ రోడ్డు వద్ద గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను పరిశీలించిన కలెక్టర్, అక్కడ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడి భోజన నాణ్యత, సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. స్టోర్ రూమ్‌ను పరిశీలించి కూరగాయలు, ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. వంటశాలలో గ్యాస్ సిలిండర్ల నిల్వలు, భద్రతా చర్యలపై ఆరా తీసి, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.ఈ పర్యటనలో తహసీల్దార్ రామ్ నరేష్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంఈఓ జగదీష్, ఉపాధ్యాయురాలు స్టెల్లా, వార్డెన్ దుర్గ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.






# అలరించిన విద్యార్థుల నృత్యాలు

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 1:**

రాయికల్ మండలం వడ్డేలింగాపూర్ మినీ గురుకుల పాఠశాలలో బుధవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యారాలు శ్రీలత మాట్లాడుతూ పాఠశాలలో అన్ని వసతులతో పాటు అంకితబావంతో పనిచేసే ఉపాధ్యాయ బృందం ఉందని అన్నారు. అనంతరం విద్యార్థులు ఆదివాసి గోండి బంజారా జానపద సంప్రదాయ నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలోత్ తిరుపతి, ఉప సర్పంచ్ శంకర్ నాయక్, దిలీప్, కార్యదర్శులు సాయికృష్ణ, రాకేష్, వినోద్, నాయకులు ధరణిధర్ రావ్, నాగుల మహేష్, లింగారెడ్డి, రచయిత గాయకుడు గంగాధర్ నాయక్, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబానికి మాజీ ఎంపీ నామ పరామర్శ

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



ఖమ్మం : తల్లాడ మండలం కలకొడిమకు చెందిన, ప్రైవేట్ న్యూస్ వెబ్‌సైట్‌లో డెస్క్ జర్నలిస్ట్‌గా పని చేస్తున్న పాపినేని అనంతలక్ష్మి భర్త నాగేశ్వరరావు కొద్ది రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ ఈ రోజు మరణించారు. ఈ విషాద వార్త తెలిసిన బీ ఆర్ ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఫోన్ ద్వారా అనంతలక్ష్మి ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా అనంతలక్ష్మి భర్త మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# తమ్మిన్నిపరామర్శించిన నేలకొండపల్లి మండల సిపిఎం నాయకులు





**నేలకొండపల్లి ఏప్రిల్1 మీడియా టుడే**

సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంపీ, ఎమ్మెల్యే తమ్మినేని వీరభద్రంను నేలకొండపల్లి మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం రూరల్ మండలంలోని వారి స్వగృహం తెల్లారిపల్లిలో పరామర్శించారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు తీసుకొని డిశ్చార్జి అనంతరం స్వగ్రామం తెల్లారిపల్లిలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం విధితమే. ప్రస్తుతం తమ్మినేని ఆరోగ్య పరిస్థితి మెరుగుపడడంతో మరి కొద్ది రోజులలో తిరిగి ఆయన పార్టీ కార్యక్రమాలలో విస్తృతంగా పాల్గొనాలని, జిల్లాలో పార్టీ పూర్వ వైభవం సాధించేందుకు పార్టీ శ్రేణులకు అవసరమైన దిశా నిర్దేశం చేయాలని వారు ఆకాంక్షించారు. తమ్మినేని పరామర్శించిన వారిలో ఎన్జీఆర్ ఫౌండేషన్ బాధ్యులు పార్టీ నాయకులు చెరువు నరసింహారావు, గుత్త లక్ష్మీనరసయ్య, ఎస్కే జమాల్, మంకెనపల్లి నరసింహారావు, ఎస్ కె అబ్దుల్ ఉన్నారు.

# ప్రతి కార్యకర్త మనోధైర్యంగా ఉండాలి

**పలు కుటుంబాలను పరామర్శించిన**

**- ఎర్రబెల్లి దయాకర్ రావు**



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మీడియా టుడే ఏప్రిల్ 01:**

కొడకండ్ల మండలం నీలిబండ తండ, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు దేవా నాయక్ మరియు మాజీ వార్డ్ మెంబర్ సుగుణమ్మ భర్త భూక్యా లాల్ సింగ్ ఇటీవలే మరణించిన విషయం తెలుసుకొని వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారుమైదం చెరువు తండ బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నందు నాయిక్ తండ్రి ధరావత్ పాండ్యా ఇటీవల మృతి చెందగా విషయం తెలుసునోని నేడు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు దైర్యం చెప్పిన మాజీ మంత్రి వర్యులుఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా, మండల, గ్రామ, నాయకులు,యువజన నాయకులు,సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్ లో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 01 :**



రైతులు పండించిన మొక్క జొన్నలకు మద్దతు ధర కల్పిం చాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని సత్యనారాయణ అన్నారు. బుధవారం గన్నేరువరం మండలం మాదాపూర్ గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు మేలు జరుగుతుందన్నారు.రైతులకు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మధ్యవర్తుల సమస్య లేకుండా రైతులు నేరుగా కేంద్రాలకు పంటను తీసుకువచ్చి అమ్ముకోవాలని ఆయన సూచించారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి రైతుకు అండగా నిలుస్తూ వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కృషి చేస్తున్నదని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ పులి కృష్ణ,పార్టీ నాయకులు చింతల శ్రీధర్ రెడ్డి, మాతంగి అనిల్, బుర్ర మల్లేష్ గౌడ్, మల్లికార్జున్, వేణు, వెంకట్ రెడ్డి, తిరుపతి, అంజిరెడ్డి, కటకం తిరుపతి, జిల్ల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలు,కళాశాలల స్థల సమీకరణ, అనుమతులపై కలెక్టర్ సమీక్ష

**శాఖల సమన్వయంతో పనులు వేగవంతం చేయాలని సూచన.**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్01(మీడియా టుడే):** జిల్లాలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ పాఠశాలలు,ఏటీసీ కళాశాలల నిర్మాణానికి సంబంధించి స్థల సమీకరణ, అనుమతుల పురోగతిపై జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యాసంస్థల ఏర్పాటుకు సంబంధించిన భూముల సమీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎలాంటి ఆలస్యం లేకుండా అవసరమైన అన్ని అనుమతులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో విద్యా రంగ అభివృద్ధికి ఈ సంస్థలు కీలకమని ఆయన పేర్కొన్నారు.అనుమతుల జారీ ప్రక్రియలో ఆటంకాలు లేకుండా శాఖల మధ్య సమన్వయం పెంపొందించాలని, ప్రతి దశలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను వెంటనే పరిష్కరించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.భూముల విషయంలో ఎలాంటి వివాదాలు లేకుండా సమగ్ర పరిశీలన చేపట్టి చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో ఇల్లందు తహసీల్దార్ రవికుమార్, అశ్వరావుపేట తహసీల్దార్ రామకృష్ణ, సెక్షన్ సూపరింటెండెంట్ స్వర్ణలత, రామవరం ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో నిండు ప్రాణం బలి

**భర్తపై పిఎస్ లో భార్య ఫిర్యాదు - భార్య భర్తల మధ్య విభేదాలు**

**మనస్థాపంతో భర్త ఆత్మహత్య**



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర ఏప్రిల్ 01**
భార్య భర్తల మధ్య గొడవతో మనస్థాపానికి గురైన భర్త ఆత్మహత్య కు పాల్పడిన ఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కీసర సీఐ ఆంజనేయులు తెలిపిన వివరాలు ప్రకారం కీసర మండలం అహ్మద్ గూడ శ్రీలక్ష్మి ఎంక్లేవ్ కు చెందిన వీణపాణి ఆమె భర్త డాక్టర్ జోసెఫ్ ల మధ్య గత కొంత కాలంగా గొడవలు, విభేదాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మార్చి 31న తన భర్తకు తనకు గొడవలు ఉన్నాయని కీసర పోలీస్ స్టేషన్ లో భర్తపై ఫిర్యాదు చేయగా కేసును నమోదు చేశామని తెలిపారు. అదే రోజు సాయంత్రం వీణపాణి భర్త అయిన డాక్టర్ పసల జోసెఫ్ వినోద్ కుమార్ (40) ఔటర్ రింగ్ రోడ్ రాంపల్లి దాయరా వద్ద కారులో గుర్తు తెలియని ఇంజక్షన్ ద్వారా ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని తండ్రి ఆరోగ్యమయ్య పోలీస్టేషన్ లో కోడలు పై ఫిర్యాదు చేశాడు. నా కుమారుడు డాక్టర్ జోసెఫ్ వినోద్ కుమార్ అతని భార్య వీణపాణి మానసిక వేధింపులు తట్టుకోలేక ఆవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడని తండ్రి ఆరోగ్యమయ్య బోరున విలపించాడు. మృతిచెందిన జోసెఫ్ వినోద్ కుమార్ మృత దేహానికి పోస్ట్ మార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. ఈ రెండు కేసులను అనుసంధానించి సంబంధిత అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించి సాక్ష్యాధారాల ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పారిశుధ్య పనులు, నీటి సరఫరా పకడ్బందీగా చేయాలి

**వేములవాడ మున్సిపల్ కౌన్సిల్ మెరుగైన సేవలు అందించాలి**

**కలెక్టర్ గరిమ అగ్రవాల్ - వేములవాడ మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి కలెక్టర్ హాజరు**




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ . మీడియా టుడే : ఏప్రిల్ 01 :** వేములవాడ మున్సిపల్ పరిధిలో నిత్యం పారిశుధ్య పనులు, నీటి సరఫరా పనులు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ మున్సిపల్ బడ్జెట్ సమావేశాన్ని మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో బుధవారం నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు. అందరి సహకారంతో ఇటీవల మున్సిపల్ ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేశామని, నూతన సభ్యులకు అభినందనలు తెలియజేసారు. వేములవాడ మున్సిపల్ కౌన్సిల్ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.బడ్జెట్ మీటింగ్ చాలా కీలకమని రెవెన్యూ వ్యయంలో భాగంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు, కరెంట్ బిల్లులు, రుణాల చెల్లింపు, పారిశుధ్య పనులకు చెల్లింపులు, ఇతర ఖర్చులు ఉంటాయని, తప్పనిసరిగా 10 శాతం గ్రీన్ బడ్జెట్ ఖర్చు చేయాలని స్పష్టం చేశారు. నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకం, సంరక్షణకు ఖర్చు చేయాలని సూచించారు. మున్సిపల్ మొత్తం బడ్జెట్ లో 1/3 శాతం విలీన గ్రామాలు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి వినియోగించాలని తెలిపారు. మున్సిపల్ కార్మికులందరికీ వెంటనే బీమా చేయించాలని కమిషనర్ ను ఆదేశించారు. మున్సిపల్ కు రావాల్సిన పన్నులు 100 శాతం వసూలు చేయడంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుకు వెళ్తే 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు అవుతాయని వెల్లడించారు. మున్సిపల్ వార్డ్ సభ్యులు తమ పరిధిలో ఇంటి, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేసేందుకు సహకరించాలని అన్ని షాప్ లు లైసెన్స్ తీసుకునేలా చూడాలని సూచించారు. మున్సిపల్ నిధులతో నిర్మించిన భవనాలు అన్ని వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రతి రోజు పారిశుధ్య పనులు పక్కాగా చేయించాలని, తడి, పొడి చెత్త వేరువేరుగా ఇచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. తడి చెత్తను ఎరువుగా చేసి విక్రయించాలని, పొడి చెత్తను విక్రయిస్తే బల్దియాకు ఆదాయం వస్తుందని తెలిపారు. పార్క్ లు, వైకుంఠధామాలు, పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. వేములవాడ గుడి చెరువు బండ్ పార్క్ ప్రారంభానికి సిద్ధం అవుతుందని, నిర్వహణ పక్కాగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. డీఆర్ సీసీ కేంద్రం పక్కాగా నిర్వహించాలని సూచించారు. నాంపల్లి గుట్టపై ఎయిర్ ఫోర్సు యుద్ధ విమానం ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తాగునీటి సమస్య రాకుండా వార్డు సభ్యులు, అధికారులు చూసుకోవాలని తెలిపారు. ఏమైనా మరమ్మత్తు ఉంటే చేయించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, తహసీల్దార్ జయంత్ కుమార్, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండల తీవ్రత నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ మను చౌదరి**



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: ఏప్రిల్ 01** రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు, ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే సమయాలలో నేరుగా సూర్య కిరణాలు తాకే స్థలాలలో పని చేసే వారు వడదెబ్బ కు గురి కాకుండా ఉండేలా నివారణ చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు..వాతావరణ మార్పుల ప్రభావం వల్ల సాధారణానికి మించి ఉష్ణోగ్రతలు నమోదవుతూ, తీవ్రమైన వేడిమితో కూడిన ఎండలు ఉన్నందున ప్రజలు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు. మధ్యాహ్నం సమయంలో వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని, ఒకవేళ బయటకు వెళ్లాల్సి వచ్చినా తలకు టోపీ ధరించడం, తువ్వాలు చుట్టుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండ వేడిమి సమయాలలో సాధ్యమైనంత వరకు ప్రయాణాలు పెట్టుకోకూడదని, చల్లదనాన్ని అందించే నీడ ప్రదేశాలలో ఉండాలని అన్నారు. సాధారణ సమయాలకంటే వేసవిలో ఎక్కువ మోతాదులో ద్రవ పదార్థాలు తీసుకోవాలని, తేలికపాటి కాటన్ వస్త్రాలను ధరించడం వంటివి చేయాలని, త్వరగా వడదెబ్బకు లోనయ్యే స్వభావం కలిగిన వారు విధిగా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. వృద్ధులు, చిన్నారుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆయా కార్యాలయాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, సముదాయాలలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు వేసవి తీవ్రత వల్ల వడదెబ్బకు లోను కాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ హితవు పలికారు.వడదెబ్బకు గురి కాకుండా ఉండేందుకు కూడళ్ల దగ్గర, పార్కుల వంటి స్థలాల వద్ద చలి వేంద్రాలు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేసి త్రాగు నీటిని, చలి వేంద్రాలలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను యూ పి హెచ్ సి , పి హెచ్ సి కేంద్రాలకు ఏ ఎన్ ఎం, ఆశ వర్కర్లతో పంపిణీ చేయించాలన్నారు. వడదెబ్బ తగిలిన వారికి శీతల పానీయాలు కాకుండా మంచి నీళ్లు, ఓ ఆర్ ఎస్ కలిపిన నీళ్లు వెంటనే త్రాగించాలి, నీడ ఉండే ప్రదేశాలలో ఉండేలా చూడాలన్నారు. ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఉండే ప్రదేశాలలో నీడ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మూగాజీవాలకు, పక్షులకు మంచినీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## కామల్ల కనకరత్నం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన మాల మహానాడు నాయకులు



**నేలకొండపల్లి ఏప్రిల్ 1 మీడియా టుడే**
కామల్ల కనక రత్నంఅకాల మరణం పట్ల తెలంగాణ రాష్ట్ర మహానాడు ఉపాధ్యాయుడు గుంతేటి వీరభద్రం ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కామాల కనక రత్నం చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆయనఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. వారి కుటుంబానికి సంతా పాన్ని సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షులు లింగాల రవికుమార్. డాక్టర్ శేషగిరి. డాక్టర్ శివకృష్ణ.పోస్టల్ ఉద్యోగ సంఘం నేత జుగుంట్ల శ్రీనివాస్. న్యాయవాది మద్దెల వెంకటేశ్వర్లు. మాల మహానాడు సంఘ జిల్లా నాయకులు కొర్లపాటి చిరంజీవి. దాసరి శ్రీనివాస్.కామా ప్రభాకర్.తోగరు భాస్కర్. బిందె రమేష్. జమ్మి వీరబాబు. చింతల వెంకటేశ్వర్లు.తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం -1 లో ఆరోగ్యలక్ష్మి మానిటరింగ్ సపోర్ట్ కమిటీ ఏర్పాటు



**నడిగూడెం, ఏప్రిల్ 01(మీడియా టుడే):-**
నడిగూడెం మండలం బృందావనపురం గ్రామంలో ఆరోగ్యలక్ష్మి మానిటరింగ్ సపోర్ట్ కమిటీ చైర్మన్ గా గ్రామ సర్పంచ్ సరిత, కన్వీనర్ గా అంగన్వాడి టీచర్ వినయ్ కుమారి, సభ్యులుగా ఉపసర్పంచి పుట్టా సైదమ్మ ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి ,ఆశా వర్కర్ వెంకటమ్మ ,గర్భిణి స్త్రీలు పుట్టా పుష్ప, కాసాని శిరీష, కాసాని శైలజ, గుండు పుష్ప, బొడ్డు కావ్య లా తో 11 మంది కమిటీ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ సరిత పంచాయతీ కార్యదర్శి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రిటైల్ కోర్సులో ఆదర్శ పాఠశాల విద్యార్థుల ఇంటర్న్‌షిప్



**నడిగూడెం, ఏప్రిల్ 1 (మీడియా టుడే)-:** మండలం లోని కరివిరాల ఆదర్శ పాఠశాల ఇంటర్మీడియట్ విద్యార్థులు వృత్తి విద్యలో భాగంగా రిటైల్ కోర్సులో ఇంటర్న్‌షిప్ చేపడుతున్నట్లు ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ప్రయోగపూర్వక పరిజ్ఞానంతో పాటు సర్టిఫికేట్, ఉపకార వేతనం లభిస్తాయని ఆమె పేర్కొన్నారు. ఇది విద్యార్థుల భవిష్యత్ కెరీర్‌కు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ట్రైనర్ మధు పర్యవేక్షిస్తున్నారు.

## మైత్రి వెంకటరెడ్డికి ఘన సన్మానం




**మణుగూరు, ఏప్రిల్ 01(మీడియా టుడే):**
మణుగూరులో రెడ్డి సంక్షేమ సమైక్య ఆధ్వర్యంలో సానికొమ్ము వెంకటరెడ్డి (మైత్రి)కు ఘన సన్మానం నిర్వహించారు. ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఈ కార్యక్రమం అశోక్ నగర్‌లోని సమైక్య కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సమైక్య అధ్యక్షుడు నాసిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, వెంకటరెడ్డి రైస్ మిల్లర్స్ రంగంలో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు. ఆయన ఎన్నిక గిరిజన ప్రాంతంలో ఉన్న రైస్ మిల్లర్లకు మరింత ప్రోత్సాహం కలిగిస్తుందని తెలిపారు.మైత్రి వెంకటరెడ్డి మాట్లాడుతూ తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామ శ్రీనివాస రెడ్డి, ఉడుముల తిరుపతిరెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి (దీూచీూ), కీసర శ్రీనివాసరెడ్డి, గుర్రం వెంకటరెడ్డి, శీరపు గణేష్ రెడ్డి, గ్యాస్ కొండారెడ్డి, గాయం అవినాష్ రెడ్డి, బంకు శ్రీనివాసరెడ్డి, రెడం శివశంకర్ రెడ్డి, శ్యామల అశోక్ రెడ్డి, దేవి రెడ్డి, ఆది రెడ్డి, సారం పెల్లి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మీడియా టుడే ఏప్రిల్ 01:**
కొడకండ్ల మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి గుట్ట పై నిర్మిస్తున్న ఆలయం వద్ద అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రం ఉత్తర నక్షత్రం ను పురస్కరించుకొని బుదవారం అయ్యప్ప ఆలయ నిర్మాణం కమిటీ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధ లతో నిర్వహించారు. గురు స్వామి శ్రీపాద ఆంజనేయులు అద్వర్యలో స్వామి వారికి పుష్పాలతో , పండ్ల తో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్, మాజీ సర్పంచ్ మధుసూదన్ , మెరుగు సోమేశ్వర్, దయానంద్, యాకన్న, అనిల్, రాజు , రాజు,సాయి , తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి ఎమ్మెల్యే హాజరు



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 01 :**
కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం పచ్చునూరు గ్రామంలో నేలవేణి జ్యోతి - రవి దంపతులు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి బుధవారం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారుఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల పరిషత్ అభివృద్ధి వి.వి రాజేశ్వరి,కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు యాదవ్, పార్టీ నాయకులు రొంటాల లక్ష్మారెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో చికెన్ షాపులు స్వచ్ఛందంగా బంద్

### సబ్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేత



**మిర్యాలగూడ ఏప్రిల్ 1 (మీడియా టుడే)**
మిర్యాలగూడ పట్టణంలోని చికెన్ షాప్ యజమానులు, అసోసియేషన్ నాయకులు తెలంగాణ రాష్ట్ర చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ బంద్ పిలుపు మేరకు స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ అసోసియేషన్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో షాపు కిరాయిలు, వర్కర్స్ జీతాలు, గ్యాస్ కొరత ఉండడంతో కార్పొరేట్ సంస్థలు ఇచ్చే పర్సంటేజీ మాకు ఏమాత్రం సరిపోవడం లేదు మా యొక్క సమస్యలను గుర్తించి మార్జిన్ రేటు పెంచి మాకు సహకరించాలని కార్పొరేట్ సంస్థలను కోరారు. సబ్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చికెన్ షాప్ యజమానులు, అసోసియేషన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తినీ తీర్చేందుకు బోరింగ్ మరమ్మతులు

### సర్పంచ్ చెన్నగాని సాంబయ్య గౌడ్



**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 1 )**
వెలిదండ గ్రామంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం మెరుగుపరిచే దిశగా గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య ఆధ్వర్యంలో బ్రిడ్జ్ కింద ఉన్న బోరింగ్‌ను మరమ్మతులు చేయించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నాగేంద్రబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీసాల వెంకటేశ్వర్లు, చెన్నగాని రాములు, అలాగే గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు

### - అయ్యప్ప పీఠాల గురుస్వాములు, భక్తుల ఆధ్వర్యంలో అన్నప్రసాదం




**మణుగూరు, ఏప్రిల్ 01(మీడియా టుడే):**
"శరణ్యాయ హరిహరసుతాయ స్వామినే పదద్వంద్వయుగే నిత్యం నమో ధర్మశాస్త్రయే। కలౌ యుగే క్షేమకరాయ విఘ్నహర్తే స్వామి శరణం అయ్యప్పా!" అంటే హరిహరసుతుడైన అయ్యప్ప స్వామికి నేను శరణాగతుడను. అయ్యప్ప స్వామి యొక్క దివ్య పాదయుగాలకు నేను ఎల్లప్పుడూ వందనం చేస్తున్నాను. కలియుగంలో భక్తులకు క్షేమాన్ని అందించే, విఘ్నాలను తొలగించే ధర్మశాస్త్రునికి నా నమస్కారాలు. "స్వామి శరణం అయ్యప్పా" అని హృదయపూర్వకంగా శరణం కోరుతున్నాను. అని అర్థం. అలాంటి లోక రక్షకుడు శ్రీ మణికంఠ స్వామి చైత్ర మాస ఉత్తరా నక్షత్రం జన్మదిన వేడుకలను మండలంలోని అయ్యప్ప పీఠాల గురుస్వాములు, భక్త జనుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన వేదికలో ఉదయం నుంచి అర్చకులు ఉప్పల శ్రీకర్, అద్వైత్ శర్మలు శ్రీ ధర్మశాస్త్రా యైన అయ్యప్పస్వామికి ప్రత్యేక కలశ పూజలు, విగ్రహానికి అష్ట దశ ద్రవ్యాలతో అభిషేకాలు, అష్ట దిక్పాలకులు లోకాన్ని రక్షించే దేవతల మంత్రోచ్చారణతో హోమం జరిపించారు. ముందుగా అర్చకులు గణపతి మంత్రోచ్చరణతో ఉత్సవ మూర్తుల విగ్రహాలను ప్రతిష్టించి పుష్పాలతో అభిషేకం చేసి పూల మాలలు వేసి కన్నుల పండువగా అలంకార ప్రియుడిని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. వడ్డించిన వంటకాలను స్వామివారికి నైవేద్యంగా సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మండలంలోని పీఠాల గురుస్వాములు, భక్త జనుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాదంను 3 వేల మందికి పైగా భక్తులు, పురజనులు స్వీకరించి స్వామి వారి కృపకు ప్రాతులయ్యారు.

# వేసవి వడగాలుల నష్టాల నియంత్రణకు చర్యలు

**జనాల రద్దీ ఉండే ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి**

**ఉపాధిహామీ పనులు, కొనుగోలు కేంద్రాల వద్ద నీడ, తాగు నీటి వసతి ఏర్పాటు చేయాలి**

**కలెక్టర్ గరిమ అగ్రవాల్ - వేసవి వడగాలుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై**

**అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్. మీడియా టుడే , ఏప్రిల్ 01**
వేసవి వడగాలుల నష్టాల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వేసవి వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య ఆరోగ్య శాఖ, అగ్ని మాపక శాఖ, అటవీ శాఖ, కార్మిక శాఖ, వ్యవసాయ శాఖ వివిధ శాఖల ఆద్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్, జిల్లా అటవీ శాఖ అధికారి బాలమణి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి బుధవారం సమీక్ష నిర్వహించారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో రూపొందించిన పోస్టర్లను కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... ఈ వేసవి కాలంలో వడగాలుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆశ కార్యకర్త నుంచి జిల్లాస్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరి దగ్గర అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటు లో ఉండాలని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో తాగునీటి సరఫరాకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఏమైనా మరమ్మత్తు ఉంటే ముందస్తుగానే చేయించాలని ఆదేశించారు. మున్సిపల్, తహసీల్ కార్యాలయాలు, బస్టాండ్లు, జనాల రద్దీ ఉండే ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.వేసవి కాలంలో ప్రతి రోజు నీరు త్రాగడం, గొడుగు తీసుకుని బయటికి రావడం, వేడి గాల్పులు వచ్చే సమయంలో ఇంట్లో ఉండటం వంటి వివిధ అంశాలను ప్రజలకు తెలియజే యాలన్నారు. ఉపాధిహామీ పనులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నీడ కోసం టెంట్లు, ఓఆర్ఎస్ పాకెట్లు, నీటి సదుపాయం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో మంటలు వ్యాపించకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. మూగ జీవాల సంరక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలని, అన్ని గ్రామాల్లో నీటి తొట్ల నిర్వహణ పక్కాగా ఉండేలా చూడాలని, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గోశాలపై పశు వైద్య, సంవర్ధక శాఖ అధికారి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వాటి సంరక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, వైద్యాధికారి రజిత, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, డీఆర్డీఓ గీత, మిషన్ భగీరథ అధికారులు అన్వర్, సుమలత, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, కార్మిక శాఖ అధికారి నజీర్, అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, పశు సంవర్ధక శాఖా అధికారి రవీందర్ రెడ్డి, మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా రవాణాశాఖా అధికారి లక్ష్మణ్ కుమార్, పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలిగా భాధ్యతలు చేపట్టిన షేక్ షాజహాన్ పర్వీన్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్01(మీడియా టుడే):**
మార్చి 26 న కొత్తగూడెం బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం 2026 - 27 ఎన్నికల్లో వైస్ ప్రెసిడెంట్ - 1 గా పోటీ చేసి ఘన విజయం సాధించిన సీనియర్ మహిళ న్యాయవాది షేక్ షాజహాన్ పర్వీన్ నేడు భాధ్యతలు స్వీకరించారు. గత 16 సంవత్సరాలుగా న్యాయవాదా వృత్తి లో ఉన్న షాజహాన్ పర్వీన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు మొట్టమొదటి ఉపాధ్యక్షరాలు గా గెలిచి చరిత్ర సృష్టించారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ లైబ్రరీ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఎన్నికల ప్రధాన అధికారి పలివేల గణేష్ బాబు చేతులు మీదిగా నియమకం పత్రం అందుకున్న పర్వీన్ తనపై నమ్మకం తో తనకు ఓటువేసి గెలిపించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. బార్ అసోసియేషన్ అభ్యున్నతి కోసం న్యాయవాదుల సంక్షేమం కోసం కృషి చేస్తానని షాజహాన్ పర్వీన్ తెలిపారు.



# రేషన్ షాప్‌లో తూకంలో మోసం

**టేక్మాల్ ఏప్రిల్ 1 (మీడియా టుడే)**
టేక్మాల్ రేషనదుకాణాల్లో బియ్యం తూకాల్లో మోసాలకు పాల్పడుతూ చేతివాటం ప్రదర్శిస్తుండడంతో నిరుపేదలు తీవ్రంగా నష్టపోతున్నా వైనం టేక్మాల్ మండల పరదిలోని వేల్పుగొండ గ్రామంలో చోటుచేసుకనది.గ్రామంలో సుమారు 600 రేషన్ కార్డులు ఉన్నాయి. ఇదిలా ఉండగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెనుకబడిన గ్రామీణ ప్రాంతానికి చెందిన లబ్ధిదారులుప్రతి నెల 1 వ తేది నుండి 20వ తేది వరకు రేషన్ దారులకు నిత్యావసర సరుకులుపంపిణి చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లబ్ధిదారులకు మూడు నెలలకు సరిపడా సరుకులను రేషన్ డీలర్ లు అందించాలని ఆదేశించారు. వేల్పుగొండ రేషన్ డీలర్ నిర్లక్ష్యం వల్ల రేషన్ షాపులో ఎలక్ట్రానిక్ కాంట సెట్టింగ్ తో 500 గ్రాములు కాంట పై500 గ్రాములు గొనె సంచి వేసి మొత్తం ఒక్క రేషన్ కార్డు పై 1కిలో తరుగు తీసివేస్తున్నారని రేషనకార్డుదారులు స్థానిక సర్పంచ్,నిరుడి దాస్ ఉప , గ్రామ కార్యదర్శి రాఘవేంద్రర్ దృష్టికి తీసుకెళ్లగా రేషన్ షాప్ ను బుధవారం సందర్శించాగా వాస్తవానికి ఎలక్ట్రానిక్ కాంట తూకంలో మోసం జరిగిందని ఎలక్ట్రానిక్ కాంటాపై గోనెసంచి వేసున్నారని నిర్ధారించారు. స్థానిక డీలర్ ను అడగగా గత సంవత్సరం నుండి జోనసంచి వేస్తున్నామని రేషన్ డీలర్ చెప్పడం జరిగింది. ఉన్నత స్థాయి అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

## హరిశంకర్ గౌడ్ వర్ధంతి కి ఘననివాళీలు



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ ఏప్రిల్ 1:6**

కీ!!శే!! హరిశంకర్ గౌడ్ వర్ధంతి సందర్భంగా ఘననివాళీలు అర్పించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధానహరిశంకర్ గౌడ్ వర్ధంతి సందర్భంగా ఘననివాళీలు కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్.నల్లగండ్ల గ్రామ మాజీ సర్పంచ్ కీ!!శే!! హరిశంకర్ గౌడ్ వర్ధంతిని పురస్కరించుకుని నల్లగండ్ల గ్రామంలోని వారి "తండ్రి"సమాధి వద్ద నియోజకవర్గం నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డి రాజు,శ్రీనివాస్ రెడ్డి,మన్నేపల్లి సాంబశివ రావు,కట్ల శేఖర్ రెడ్డి,సౌందర్య రాజన్,నర్సింగ్ రావు,బాలకృష్ణ,జగదీష్,ముజీబ్ మరియు శ్రీ కృష్ణ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అవర్చుకోవాలి

### రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ ఏప్రిల్ 1:**

రాజీవ్ గృహకల్పలో శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతి స్వామి వారి దివ్య ఆశీస్సులతో మాజీ స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్పర్సన్ రాగం సుజాత యాదవ్, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ దంపతుల సొంత ఖర్చులతో నూతనంగా నిర్మాణం చేపట్టిన శ్రీ షిర్డీ సాయినాథ, మార్కండేయ స్వామి మరియు సంతాన నాగదేవత అమ్మవారి ఆలయంలో విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవం జరిగి 41 రోజులు పూర్తయిన సందర్భంగా వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించిన మండల పూజా, లక్ష్మీ గణపతి నవగ్రహ స్థాపిత దేవత మూల మంత్ర హోమాలు, ప్రధాన కలశ స్థాపన పూజ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం రాగం అనిరుధ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలందరూ తమ కుటుంబాలతో సుఖశాంతులతో జీవించాలని ఈ సందర్భంగా ఆ దేవదేవులను ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకురాళ్లు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## శాతవాహన ఆడిటోరియంలో దేశభక్తి చిత్రాల ప్రదర్శన

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 01:**




కరీంనగర్ లోని శాతవాహన విశ్వవిద్యాలయంలోని లైబ్రరీ ఆడిటోరియంలో దేశభక్తి చలన చిత్రాలను ప్రదర్శించే కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించిన ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో దేశభక్తిని నింపేందుకు, మానసిక ధైర్యాన్ని పెంచేందుకు లక్ష్యాన్ని సాధించేందుకు ప్రేరణ కలిగించే ఉత్తేజ కరమైన సామాజిక అంశాలపై పట్టు కలిగించి ధైర్యాన్ని పెంచే వివిధ రకాల చలన చిత్రాలను ప్రతి శనివారం సాయంత్రం 4 గంటల నుండి 6:30 వరకు ప్రదర్శిస్తామని దీనివలన విద్యార్థులకు ఆలోచన శక్తితో పాటు, దేశభక్తితో పాటు తమ లక్ష్యాలను చేర్చుకొని చేరుకునేందుకు ప్రేరణను, సహాయాన్ని కలిగిస్తాయని తెలియజేస్తూ విద్యార్థులకు చదువులతో పాటు సామాజిక అంశాలపై కూడా అవగాహన కలిగి ఉండాలని దీనివలన శారీరక, మానసిక దృఢ సంకల్పం పెరుగుతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్, వివిధ కళాశాలల విభాగాధిపతులు, అధ్యాపకులు, కోఆర్డినేటర్ డాక్టర్ నరేష్ సైన్స్,ఆర్ట్స్, కామర్స్,న్యాయ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొని బలగం సినిమాను వీక్షించారు.



## కుమ్మరుల మనోభావాలను దెబ్బతీసేలా పాటలో ఉన్న మాటల్ని తొలగించాలి



**జగిత్యాల మీడియా టుడే- ఏప్రిల్ 1**

జానపద గాయకుడు రచయిత మల్లిక తేజ చిత్రీకరించిన పాటలు కుమ్మర మహిళలను కించపరిచేలా ఉన్న పదాలను తొలగించి కుమ్మర సామాజిక వర్గానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని శాలివాహన కుమ్మరి కుల సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడిపల్లి కృష్ణ పత్రిక ముఖంగా డిమాండ్ చేశారు. జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ జిల్లాకు చెందిన గాయకుడు రచయిత మల్లిక్ తేజ గుణ గుణ నడిచే టైటిల్ తో కూడిన పాటను చిత్రీకరించి యూట్యూబ్ ఛానల్ లో జానపద గేయాన్ని అప్లోడ్ చేశాడని, సదరు పాటలో కుమ్మరి కులానికి చెందిన మహిళలు యువతులను కించపరిచేలా పదాలు ఉన్నాయని ఇప్పటికే ఈ పాట పలు సామాజిక మాధ్యమాల్లో ప్రసారమవుతున్నాయని ఈ పాట వల్ల కుమ్మరుల మనోభావాలు దెబ్బతిన్నయని, సమాజంలో మహిళలు వివక్షను ఎదుర్కొనే విధంగా పాటలో పొందుపరిచిన పాదాలను గాయకుడు వెంటనే తొలగించాలని సామాజిక మాధ్యమాల్లో అప్లోడ్ చేసిన వీడియోలను తొలగించి కుమ్మరి సామాజిక వర్గానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలన్నారు. సంబంధిత పదాలను తొలగిస్తా.ఏ వర్గాన్ని ఏ కులాన్ని కించపరచడం తన అభిమానం కాదని కుమ్మరి కులానికి చెందిన పదాలను పాటలోంచి తొలగించిన తర్వాతనే పాటను విడుదల చేస్తానని ఈ సందర్భంగా గాయకుడు రచయిత మల్లిక్ తేజ ఇదే సమావేశంలో పేర్కొన్నారు. శాలివాహన కుమ్మరి సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మామిడిపల్లి కృష్ణ ,జిల్లా రాజకీయ విభాగం అధ్యక్షుడు కేశేటి రమేష్ ,కౌన్సిలర్ సిరికొండ వరలక్ష్మి-శ్రీనివాస్, మొండయ్య,గంగారెడ్డి , గంగాధర సత్యం ఏనుగంటి జనార్ధన్, కోరేపు రాజ్ కుమార్

## జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు

### జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ . మీడియా టుడే , ఏప్రిల్ 01**



శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజులు (ఏప్రిల్ 1వ తేది నుండి 30 తేదీ వరకు) జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు నిరసనలు ,ర్యాలిలు ,పబ్లిక్ మీటింగ్ లు,సభలు,సమావేశాలు నిర్వహించరదాని, నిబంధనలకు విరుద్ధిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## కుతుబ్ షా పురంలో బడిబాట




**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 1)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా ప్రాథమికోన్నత పాఠశాల కుతుబ్ షాపురం లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఆకుల కృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న వసతులు మరియు విద్యా బోధనపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు?పిల్లలందరికీ ఉచిత మరియు నాణ్యమైన విద్యను అందించడం మా లక్ష్యం అన్నారు ఈ కార్యక్రమంలోమందపాటి శ్రీనివాసరాజు, పంచాయతీ కార్యదర్శి నరసరాజు, లావణ్య మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.


## హుజురాబాద్‌లో నూతనంగా హనుమాన్ జిమ్ ప్రారంభించిన సిఐ

**-శారీరక వ్యాయామం తప్పనిసరిగా చేయాలి**

**-హుజురాబాద్ పట్టణ సిఐ టి. కరుణాకర్**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 01 :**




ప్రతి మనిషి తన జీవన శైలిలో వ్యాయామం అలవాటు చేసుకోవాలని హుజూరాబాద్ టౌన్ సిఐ కరుణాకర్ అన్నారు. బుధవారం అంబేద్కర్ చౌరస్తా సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన హనుమాన్ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇప్పటి జీవన విధానంలో శారీరక వ్యాయామం కోసం రోజుకు ఒక గంట సమయం కేటాయించాలని అన్నారు. వ్యాయామంతో శారీరకంగా ధ్రుడం గా ఉండడంతో పాటు మానసిక ఆందోళనలు కూడా దూరం అవుతాయని అన్నారు. వ్యాయామం చేయడం వల్ల రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిమ్ యజమాని దాసరి రవి, పదారి కొమురయ్య, దాసరి రాజమౌళి తో పాటు పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి ఎమ్మెల్యే హాజరు



**మానకొండూర్ ఏప్రిల్ 01,మీడియా టుడే.**

మానకొండూర్ మండలం పచ్చునూరు గ్రామంలో నేలవేణి జ్యోతి - రవి దంపతులు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి బుధవారం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి .వి రాజేశ్వరి,సీఐ శ్రీలత,కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు యాదవ్, పార్టీ నాయకులు రొంటాల లక్ష్మారెడ్డి, సీత నాగరాజు యాదవ్ అశోక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాదాపూర్ లో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

**మానకొండూర్ ఏప్రిల్ 01మీడియా టుడే.**



రైతులు పండించిన మొక్క జొన్నలకు మద్దతు ధర కల్పించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని సత్యనారాయణ అన్నారు. బుధవారం గన్నేరువరం మండలం మాదాపూర్ గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు ద్వారా రైతులకు మేలు జరుగుతుందన్నారు.రైతులకు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మధ్యవర్తుల సమస్య లేకుండా రైతులు నేరుగా కేంద్రాలకు పంటను తీసుకువచ్చి అమ్ముకోవాలని ఆయన సూచించారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి రైతుకు అండగా నిలుస్తూ వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కృషి చేస్తున్నదని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ పులి కృష్ణ,పార్టీ నాయకులు చింతల శ్రీధర్ రెడ్డి, మాతంగి అనిల్, బుర్ర మల్లేష్ గౌడ్, మల్లికార్జున్, వేణు, వెంకట్ రెడ్డి, తిరుపతి, అంజిరెడ్డి, కటకం తిరుపతి, జిల్ల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట

### మున్సిపల్ చైర్ పర్సన్ యెర్నేని కుసుమ వెంకటరత్నం బాబు

**కోదాడ, ఏప్రిల్ 01 (మీడియా టుడే)-:**



కోదాడ పట్టణంలోని 19, 26 వార్డులలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. మున్సిపల్ చైర్పర్సన్ యెర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి స్థానిక కౌన్సిలర్లు కొల్లా కోటిరెడ్డి, నేహానాజ్ లతో కలిసి మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతానికి, వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ప్రతి పథకాన్ని అర్హులైన వారందరికీ చేరవేస్తామని పేర్కొన్నారు. తమ వార్డుల్లోని మహిళలందరికీ చీరలు పంపిణీ చేయడం పట్ల కౌన్సిలర్లు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరబాబు, ముంద్ర రామారావు, ధరావత్ హాజీనాయక్, పోటు రంగారావు, బాగ్దాద్, భాజాన్, యాదగిరి రావు, ఖాదర్, మౌలానా, నాగేశ్వరరావు, ఫాయిమ్ తదితరులు పాల్గొన్నారు..

## సిర్సపల్లి డంపింగ్ యార్డ్ ఆందోళనకు మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ బాబు సంఘీభావం

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే , ఏప్రిల్ 01 :**



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం సిర్సపల్లి శివారులో ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. జె ఏ సి ఆధ్వర్యంలో పదిరోజులుగా జరుగుతున్న ఆందోళనలు, దీక్షలకు మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ సంఘీభావం ప్రకటించారు. బుధవారం అయన స్థానిక జెఏసి నేతలతో మాట్లాడారు. డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని విరమించుకు ఒటున్నట్లుగా ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని అయన డిమాండ్ చేసారు. డంపింగ్ యార్డ్ నిర్మాణం జరిగితే వాతావరణ కాలుష్యం ఈ ప్రాంతంలో పెరిగే అవకాశం ఉందని, ఇతర మున్సిపాలిటీల నుండి ఇక్కడికి చెత్తను తరలిస్తారని తద్వారా మానవాళికి, పశుపక్ష్యాదులకు, పర్యావరణానికి ముప్పు పొంచి ఉందని అయన ఆందోళన వ్యక్తం చేసారు. ఒకసారి డంపింగ్ యార్డ్ అండ్ ఎనర్జీ ప్లాంట్ నిర్మాణం జరిగితే , దానినుండి వెలువడే కాలుష్యం ఆపడం కష్టమని అన్నారు. ప్రతిరోజూ ఇతర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో వాహనాలు చెత్తను ఇక్కడకు తీసుకువస్తాయని తద్వారా దుమ్ము, ధూళి అధికమవుతుందని, రైతుల భూముల ధరలు పడిపోతాయని, పిల్లలకు, మహిళలకు, శిశువులకు, వృద్దులకు ప్రాణహాని ఉంటుందని అయన అన్నారు. డంపింగ్ యార్డ్ నిర్మాణానికి వ్యతిరేకంగా సబ్బండ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నారని, ఇది హుజురాబాద్ భవిష్యత్తుకు, అభివృద్ధికి, ప్రజల జీవనానికి ముడిపడివున్న సమస్య అని, ప్రజల ఆకాంక్షలను గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తాను కూడా జె ఏ సి ఆధ్వర్యంలో జరుగుతున్న దీక్షల్లో భాగంగా ఒకరోజు దీక్షలో త్వరలోనే పాల్గొంటానని అయన వివరించారు

## పొద్దుతిరుగుడు సేకరణకు అన్ని ఏర్పాట్లు కలెక్టర్ గరిమ అగ్రవాల్

**మార్క్ ఫెడ్, వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ అధికారులతో సమీక్ష**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్. మీడియా టుడే , ఏప్రిల్ 01**

పొద్దుతిరుగుడు సేకరణకు అన్ని ఏర్పాట్లు చేయాలని మార్క్ ఫెడ్ అధికారులను కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పొద్దుతిరుగుడు పంట కొనుగోలుపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మార్క్ ఫెడ్, వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం కలెక్టర్ నిర్వహించారుకలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో పొద్దుతిరుగుడు పంట 1,700 ఎకరాల్లో సాగు చేశారని వెల్లడించారు. ఈ పంట కొనుగోలుకు మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. కొనుగోలు కోసం కావాల్సిన సామాగ్రి, వేయింగ్ యంత్రాలు అన్ని ముందస్తుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. క్వింటాల్ పొద్దు తిరుగుడుకు రూ.7721 మద్దతు ధర ఉందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. రైతులు దీర్ఘకాలం పాటు ఆదాయం వచ్చే ఆయిల్ పామ్ సాగు చేయాలని సూచించారు. దీంతో అధిక దిగుబడి, ఆదాయం వస్తుందని తెలిపారు. సన్న వడ్లు పండించేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. మద్దతు ధర, బోనస్ ఇతర లాభాలను రైతులకు వివరించాలని కలెక్టర్ తెలిపారు.సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, మార్క్ ఫెడ్ డీఎం హబీబ్, సహకార శాఖ అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ ఆఫ్ లైన్ బెట్టింగ్ రాయుళ్ల పై పోలీసులు నిఘా

**యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు**

**సమాచారం ఇస్తే వారిపై చర్యలు ..ఎస్సై రమేష్ కుమార్**

**మీడియా టుడే మధిర:**




ఐపీఎల్ క్రికెట్ మ్యాచులు జోరుగా కొనసాగుతున్న నేపథ్యంలో యువత అక్రమ బెట్టింగ్ కార్యకలాపాలకు పాల్పడకుండా జాగ్రత్త వహించాలని స్థానిక ఎర్రుపాలెం ఎస్సై రమేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రికెట్ మ్యాచ్ సమయంలో ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ రూపంలో బెట్టింగులు మితిమీరి కొనసాగుతున్నాయని అట్టి వాటికి యువత దూరంగా ఉండాలని ఆయన హితవు పలికారు. ఈ క్రమంలో బెట్టింగ్ రాయుళ్లపై పోలీస్ శాఖ దృష్టి సారించినట్లు ఆయన వెల్లడించారు. సోషల్ మీడియా యాప్స్ ద్వారా జరుగుతున్న అక్రమ బెట్టింగులను గుర్తించేందుకు సైబర్ విభాగం సహకారంతో చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. యువత తాత్కాలిక లాభాల కోసం బెట్టింగులకు పాల్పడి తమ బంగారు భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టుకుంటున్నారని సిఐ విచారం వ్యక్తం చేశారు. వ్యక్తిగత జీవితం,చెడు వ్యసనాలు కుటుంబ పరిస్థితులను ఆర్థికంగా దెబ్బతీస్తాయని ఆ క్రమంలో చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అందులో పాల్గొన్న వారు నిర్వహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలిసిన యడల వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచార దాతల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సమాజంలో శాంతిభద్రతలు కాపాడటంలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు. ఐపీఎల్ ఉత్సాహాన్ని ఆరోగ్యకరంగా ఆస్వాదిస్తూ చట్టబద్ధత మార్గంలో వినోదాన్ని పొందాలని ఆకాంక్షించారు

# ప్రజలకు పోలీస్ సేవలు చేరువయ్యేలా విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థ పక్కాగా అమలు చేయాలి

**పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు నిరంతరం నిఘా ఉంచాలి**

**గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం కృషి చేయాలి: జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే**




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ . మీడియా టుడే , ఏప్రిల్ 01**

బుధవారం రోజు ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించారు.కేసుల దర్యాప్తులో ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా, పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి, చట్టపరంగా నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని ఆదేశించారు. ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా విలేజ్ పోలీస్ ఆఫీసర్ (వి పి ఓ ) వ్యవస్థను పకడ్బందీగా అమలు చేయాలని, గ్రామాలను నిరంతరం సందర్శిస్తూ ప్రజలతో మమేకమై నేర నియంత్రణలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులపై ఆలస్యం చేయకుండా బాధితులకు తక్షణ స్పందన ఇవ్వాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందిస్తూ సంఘటనా స్థలానికి త్వరితగతిన చేరుకోవాలని బ్లూ కోల్ట్, పెట్రోలింగ్ వాహన సిబ్బందిని ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో రౌడీ షీటర్లపై నిఘా ఉంచాలని పేర్కొన్నారు.

**అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలి**

పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పదిర వద్ద గల ఇసుక రీచ్‌ను తనిఖీ చేసి,ఇసుక తవ్వకాల విధానం,రవాణా అనుమతులు,రికార్డుల నిర్వహణపై అరా తీశారు. అక్రమంగా ఇసుక రవాణా చేసినా, నిల్వలు ఉంచినా వారిపై కేసులు నమోదు చేసి, సంబంధిత వాహనాలను సీజ్ చేస్తామని ఎస్పీ హెచ్చరించారు

**సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి**

నేరాల నియంత్రణకు, దొంగతనాల నివారణకు, ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలు ఎంతో అవసరమని ఎస్పీ గారు తెలిపారు.మండల పరిధిలోని గ్రామాల ప్రజలకు, వ్యాపారస్తులకు సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించి, విస్తృతంగా వాటి ఏర్పాటుకు కృషి చేయాలని ఆదేశించారు.ఎస్పీ వెంట ఎస్.ఐ రాహుల్ రెడ్డి ఉన్నారు.

## అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి నూతన కార్యవర్గం ఎన్నిక




**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 1)**

అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి గరిడేపల్లి మండల నూతన కమిటీని బుధవారం ఘనంగా ప్రకటించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిన్నపల్లి శీను గురుస్వామి, గరిడేపల్లి అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ వీరమల్ల రమేష్ గురుస్వామి, మండల అధ్యక్షులు తాళ్ల నరేష్ గురుస్వామి ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించి, నూతన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.మండల గౌరవ అధ్యక్షులుగా ఎడవెల్లి వెంకటరెడ్డి, ఎస్. పంతులు, రాజలింగం, సత్యనారాయణ, కర్నే లక్ష్మీనారాయణ, ముత్తినేని సోమయ్య, బచ్చు వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా తాళ్ల నరేష్ గురుస్వామి, ఉపాధ్యక్షులుగా త్రిపురం లక్ష్మారెడ్డి, వీరం రెడ్డి శంబిరెడ్డి, అంజయ్య బాల్తూరి, పరిక వెంకన్న, నరేందర్ గురుస్వామి బాధ్యతలు స్వీకరించారు. ప్రధాన కార్యదర్శులుగా కానుగు మల్లయ్య, చినగాని మహేష్, కార్యదర్శులుగా బండ వెంకటరెడ్డి, బానోత్ రామకృష్ణ, తుమ్మలపల్లి రామంజి, కోశాధికారిగా మన్నెం మట్టా రెడ్డి నియమితులయ్యారు. వీరితో పాటు అనంత శేఖర్, లక్కమల్ల ఉపేందర్, బత్తిని సైదులు, చిలక కాశయ్య తో పాటు 07 మంది కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బండ నర్సిరెడ్డి,కర్నే రామ నర్సిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు. సమితి ఆశయాలకు అనుగుణంగా మండలంలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచారానికి కృషి చేస్తానని నూతన కమిటీ సభ్యులు ఈ సందర్భంగా పేర్కొన్నారు

## వీర వనిత మేదరమట్ల అనసూయమ్మ జీవితం అందరికీ ఆదర్శం

**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 1)**




వీర వనిత మేదరమెట్ల అనసూయమ్మ జీవితం అందరికీ ఆదర్శమని పారేపల్లి శేఖర్ రావు అన్నారు. బుధవారం మండలంలోని వెల్దండ గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తుమ్మల సైదయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని శేఖర్ రావు మాట్లాడుతూ. భూమికోసం, భుక్తి కోసం ,పేద ప్రజల విముక్తి కోసం, భర్త సీతారామయ్య అడుగుజాడల్లో నడుస్తూ తన పోరాటపటిమని చాటిన వీర వనిత అనసూయమ్మ. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు వీరవనిత మేదరమెట్ల అనసూయమ్మ ఆమె జీవితం, అందించిన పోరాట స్ఫూర్తిని, మానవతా విలువలను, భవిష్యత్తు తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ నెల 4వ తారీఖున వెల్దండలో జరిగే వర్ధంతి కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ముందుగా మేదరమెట్ల అనసూయమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ తుమ్మల సైదయ్య, దోస్పాటి భిక్షం గొల్లపల్లి శ్రీనివాస్, యానాల సోమయ్య, బోయిళ్ళఅర్జున్,దోసపాటి సుధాకర్, యమ గాని వెంకటేశ్వర్లు , నందిపాటి మట్టయ్య, యానాల బిక్షమయ్య, సారి డి సైదిరెడ్డి, మండల సైదులు,మేదరమెట్ల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరును నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి

**నియోజకవర్గ జేపసి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం**




**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్ 01 )**

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో గూడూరు నియోజకవర్గం ను ఏర్పాటు డిమాండ్ తో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని గూడూరు నియోజకవర్గ జేపీసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొని కీలక నిర్ణయాలు తీసుకున్నారు.సమావేశంలో మాట్లాడిన ముఖ్య నాయకులు, ఢిల్లీలో జరుగుతున్న ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న అసెంబ్లీ, పార్లమెంట్ డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) బిల్లును స్వాగతించారు. గూడూరు మండలం 1909 నుండి పాత తాలూకా, సమితిగా చారిత్రక ప్రాధాన్యత కలిగి ఉందని, గతంలో గూడూరును కేంద్రంగా చేసుకొని పరిపాలన సాగిందని గుర్తు చేశారు.ప్రస్తుతం కూడా గూడూరు ప్రాంతానికి అన్ని రకాల అర్హతలు, అవకాశాలు ఉన్నాయని పేర్కొంటూ, ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని బలంగా డిమాండ్ చేశారు. ప్రజల ఆకాంక్షను ప్రధాన ఎజెండాగా తీసుకుని, రాబోయే రోజుల్లో ఎంఆర్ఓ, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే, రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్, అలాగే ఢిల్లీ స్థాయి నాయకుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తామని తెలిపారు. అవసరమైతే పెద్ద ఎత్తున ఉద్యమానికి కూడా సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.గూడూరును కేంద్రంగా చేసుకుని నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టాలని, గ్రామపంచాయతీల్లో తీర్మానాలు ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. సమావేశం అనంతరం గూడూరు మండల తహసిల్దార్ (ఎంఆర్ఓ)కు నియోజకవర్గ ఏర్పాటు కోరుతూ వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ మేరెడ్డి సురేందర్, రణధీర్, శ్రీపాల్ రెడ్డి, నూకల సురేందర్, బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, కత్తి స్వామి, మాజీ జడ్పీటీసీలు మహమ్మద్ ఖాసిం, సుచిత్ర, సమ్మక్క, కొమ్మలు నాయక్, రమేష్ నాయక్, గోపన్నా, నూకల ఉపేందర్, వీరస్వామి, రసమళ్ళ వెంకటేశ్వర్లు, వి. మోతిలాల్, పింగిలి శ్రీనివాస్, మహిపాల్, కప్పల అనిల్, చంటి స్వామి, కంకటి ఉపలయ్య, జలగం సంపత్ రావు, బ్రహ్మచారి, సైదులు, భరత్, గుర్రపు ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.అలాగే కాంగ్రెస్, టీఆర్ఎస్, బీజేపీ, ఎంసీపీఐ(యు), సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, సీపీఎం పార్టీల నాయకులు, ప్రస్తుత మరియు మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పత్రికా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తే సహించేది లేదు : సిఐటియు

**లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన**




**మీడియా టుడే మధిర:**
కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తే సహించేది లేదని సి ఐ టి యు జిల్లా నాయకులు మద్దాల ప్రభాకర్ రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం రింగ్ సెంటర్ లో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని దేశ వ్యాప్త ఏప్రిల్ 1 నిర్వహించిన బ్లాక్ డే కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు, ఆశా కార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికులు వివిధ రంగాలకు సంబంధించిన పలువురు కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి బుధవారం నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను ఏప్రిల్ 1వ తేదీ నుండి దేశవ్యాప్తంగా అమలు పరచాలని చర్యలు చేపట్టిందని దానికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించినట్లు సిఐటియు నాయకులు ప్రభాకర్ రావు తెలిపారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులను తమ ప్రభుత్వం అమలు జరపొద్దని అసెంబ్లీలో తీర్మానం చేసిందని పేర్కొన్నారు. ఆ పక్రియలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అసెంబ్లీలో లేబర్ కోడ్ వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్లను అమలుపరచాల వద్ద అనే నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వాలకు వదిలేసిందని పేర్కొన్నారు.నాలుగు లేబర్ కోడులను అమలు జరపకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని లేని పక్షంలో కేంద్ర రాష్ట్ర విధానాలను వ్యతిరేకిస్తూ రానున్న కాలంలో కార్మిక వర్గాలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలకి దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కో ఆర్గనైజేషన్ దూదిగం బసవయ్య,బేతి శ్రీనివాసరావు, గంతాల నాగేశ్వరావు,సుధారాణి, హైమావతి, విజయలక్ష్మి,శ్రీను, రామకృష్ణ,నక్క పుల్లారావు, చిన్న,నాగేష్ ,మల్లేశ్వరి వివిధ సంఘాలకు సంబంధించిన కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కనపడుటలేదు



**చిలుకూరు ఎప్రిల్ 01మీడియా టుడే-:**
చిల్కూర్ మండలం, నారాయణపురం గ్రామానికి చెందిన ముద్ర నవీన్, తండ్రి రామలింగేశ్వర రావు, వయస్సు: 19 సంవత్సరాలు, కులము, పద్మశాలి అను అతను ఈ సంవత్సరం ఇంటర్ ద్వితీయ సంవత్సరం హైద్రాబాద్ లో పూర్తి చేసుకొని తేదీ 26.03.2026 రోజు తన స్వంత ఇంటికి నారాయణపురం గ్రామం వచ్చినాడు. తేదీ 30.03.2026 రోజు సాయంత్రం తన ఇంటిలో తన మొబైల్ పెట్టి ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఎటో వెళ్ళిపోయినాడని అతను ఫ్యాంట్, షర్ట్ ధరించినాడని, అతని ఆచూకీ గురించి వవెదికినా దొరకలేదని అతని తల్లి ముద్ర ధనలక్ష్మి చిల్కూర్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా శ్రీ బి.హనుమాన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు చిల్కూర్ గారు ఎఫ్ఐఆర్ నమోదు చేసి ధర్యాప్తు ప్రారంబించనైనది. అతని ఆచూకీ తెలిస్తే 8712686044 నెంబర్ కి ఫోన్ చేసి తెల్పగలరు.

## డంపింగ్ యార్డు రద్దు చేయాలని శుక్రవారం (3వ తేదీ )హుజూరాబాద్ పట్టణ బంద్ కు పిలుపు

**-ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్: మీడియా టుడే , ఏప్రిల్ 01:**
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సమీపంలోని సిర్సపల్లి లో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డు ( ఔజు) వెస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టు వల్ల పరిసరాల్లోని 20 నుంచి 30 కిలోమీటర్ల దూరం వరకు విష వాయువులు ప్రభలి గాలి , నీరు, ఆహారం కలుషితమై శ్వాసకోస వ్యాధులు, క్యాన్సర్ లాంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని తద్వారా ఈ ప్రాంతంలో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. హుజూరాబాద్ సమీపంలో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డు రద్దు చేయాలని కోరుతూ ఈ నెల హుజురాబాద్ బంద్ కు పిలుపునిచ్చారు. ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా ప్రభుత్వం తీసుకున్న డంపింగ్ యార్డు నిర్మాణం చేపట్టినట్లయితే ఈ ప్రాంతంలోని 20 కిలోమీటర్ల దూరం వరకు గాలి, నీరు, పంటలు కాలుష్యమై మనుషులతో పాటు వృక్ష, జంతు సంపద నశిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ఆవులు, గేదెలు పాలు త్రాగడం, మేకలు, గొర్రెల మాంసం తినడం, కూరగాయలు. ఆకు కూరలు తినడంతో అనేక రకాల వ్యాధులు సోకి మనుషులు, పశు, వృక్ష సంపద నాశనం అవుతుందన్నారు. పాడి పంటలతో వర్థిల్లుతున్న ఈ ప్రాంతంలోని ప్రజలు వలస వెళ్లే ప్రమాదం పొంచి ఉందన్నారు.10 రోజులుగా అఖిలపక్షం ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా ప్రజలు నిరసన దీక్షలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం స్పందించక పోవడం దారుణమన్నారు. గురువారం ఉదయం డంపింగ్ ఏర్పాటు చేయనున్న స్థలాన్ని పరిశీలించి తదుపరి కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు. ప్రభుత్వం డంపింగ్ యార్డు రద్దు ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. 3 న తలపెట్టిన పట్టణ బంద్ కు ప్రజలంతా సహకరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## ఖమ్మం జిల్లా కారాగారం నందు ఖైదీల

# ఆరోగ్య పరిరక్షణ కోసం మెగా వైద్య శిబిరం

**ఏ శ్రీధర్ పర్యవేక్షణ అధికారి జిల్లా కారాగారం**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ రోజు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, ఖమ్మం మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఖమ్మం వారి ఆధ్వర్యంలో జిల్లా కారాగారం నందు ఖైదీల ఆరోగ్య పరిరక్షణ కోసం మెగా వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ శిబిరంలో కార్డియాలజీ (హృదయ సంబంధిత వైద్యం), జనరల్ మెడిసిన్, ఆప్టామాలజీ (కంటి వైద్యం) మరియు డెంటల్ (పళ్ల వైద్యం) విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొన్నారు. ఖైదీలకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వివిధ వ్యాధులను గుర్తించి తగిన చికిత్స అందించారు.ప్రత్యేకంగా హృదయ సంబంధిత సమస్యలు, మధుమేహం, రక్తపోటు, కంటి సమస్యలు మరియు దంత సంబంధిత సమస్యలను గుర్తించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ శిబిరం ఖైదీల శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలకంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో శ్రీ ఏ .శ్రీధర్, పర్య వేక్షణాధికారి, జిల్లా కారాగారం, ఖమ్మం, డా. డి. రామ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ఖమ్మం, డా. నరేందర్, సూపరింటెండెంట్, గవెర్నమెంట్ జనరల్ హాస్పిటల్, ఖమ్మం, డా రాంబాబు, ఆర్ ఎం ఓ , గవెర్నమెంట్ జనరల్ హాస్పిటల్, ఖమ్మం, డా. రాజశేఖర్, డా. చంద్రశేఖర్, డా. నాగేశ్వర రావు( జనరల్ మెడిసిన్), డా. ఎస్.సునీల్( జనరల్ మెడిసిన్), డా. లిఖిత (కార్డియాలిజిస్టు), డా ూఖ. అస్మా(ఆప్తమాలజీ), డా. నరేష్(డెంటల్), డా. శ్రీకాంత్ (డెంటల్), మరియు జైలు అధికారుల డా. సిద్దార్థ, మెడికల్ ఆఫీసర్, ఏ .సక్రు, జి లక్ష్మి నారాయణ జైలర్లు, ఏ.సుభాష్, ఎం. వెంకటేశ్వర్లు, హనుమంత రావు, డిప్యూటీ జైలర్స్ పాల్గొన్నారు.

# 92% బొగ్గు ఉత్పత్తి సాధించిన మణుగూరు ఏరియా

**జీఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ఏప్రిల్ 01(మీడియా టుడే):**
మణుగూరు ఏరియాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను బొగ్గు ఉత్పత్తిలో 92 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తెలిపారు. బుధవారం జీఎం కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు.మార్చి నెలలో 10.68 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 9.99 లక్షల 738 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడంతో 94 శాతం పనితీరు నమోదైంది. అలాగే 2025 ఏప్రిల్ 1 నుంచి 2026 మార్చి 31 వరకు ప్రోగ్రెస్సివ్ ఉత్పత్తిలో 114.90 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 105.35 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 92 శాతం సాధించామని,రవాణా విషయంలో కూడా మణుగూరు ఏరియా మెరుగైన పనితీరు కనబరిచిందని అన్నారు.మార్చి నెలలో 12.22 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేయగా, మొత్తం సంవత్సరానికి గాను 109.82 లక్షల టన్నుల రవాణా నమోదు అయ్యిందని తెలిపారు.ఓవర్ బర్డెన్ తవ్వకాలలో మార్చి నెలలో 15 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 14.42 లక్షల క్యూబిక్ మీటర్లు తవ్వి 96 శాతం సాధించామని ,అయితే మొత్తం సంవత్సరానికి గాను 170 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి 134.71 లక్షల క్యూబిక్ మీటర్లు తవ్వడం ద్వారా 84 శాతం సాధించడం జరిగిందని తెలిపారు.

**కార్మిక సంక్షేమంలో సింగరేణి ముందంజ - డిజిఎం పర్సనల్ రమేష్.**
సింగరేణి సంస్థ కార్మిక సంక్షేమంలోనూ పురోగతి సాధించిందని డిజిఎం పర్సనల్ రమేష్ అన్నారు. సిఎంపిఎఫ్ ఢ పెన్షన్ 111, గ్రాట్యుటీ 156 కేసులు పరిష్కరించబడ్డాయని ,సిపిఆర్ఎంఎస్ కింద 4,382 కార్డులు జారీ చేయగా, 4,124 రీన్యువల్ చేశామన్నారు.కారుణ్య నియామకాల కింద 43 మందికి ఉద్యోగాలు ఇచ్చామని ,28 కేసులు ప్రాసెస్‌లో ఉన్నాయన్నారు.ప్రమోషన్లలో




48 కేడర్, 32 టైమ్ రేటెడ్, 116 సర్వీస్ లింక్డ్ ప్రమోషన్స్ ,197 కన్ఫర్మేషన్లు నిర్వహించారు.ఉద్యోగుల వివరాల్లో 10,370 ఆధార్ అప్‌డేట్లు, 8,177 ఫ్యామిలీ ఫోటోలు నవీకరించారమని,కాంట్రాక్ట్ కార్మికులకు హెచ్ డి ఎఫ్ సి,ఫై ఎన్ బి బ్యాంకుల్లో 2,940 ఖాతాలు తెరిచారని వాటి ఏటీఎం కార్డుల వినియోగం ద్వారా ఇన్సూరెన్స్ పొందవచ్చని తెలిపారు.హాజరు మెరుగుపరచేందుకు నెలకు 41 మందికి కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం శ్రీనివాస చారి,ఎజిఎం (ఐఈడి)రాంబాబు, డిజిఎం(పర్సనల్)రమేష్ ,డిజిఎం(సివిల్)శివప్రసాద్,డివై.సిఎంఓ జ్యోతిర్మయి ,డిజిఎం(ఓసి స్టోర్స్)రామకృష్ణ, క్వాలిటీ హెచ్ఓడి నాగ రమేష్,,ఏరియా సెక్యూరిటీ అధికారి శ్రీనివాస్,ఎస్ఈ(ఈఢఎం),ఏరియా వర్క్ షాప్ శోభన్ బాబు,సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్,సీనియర్ (ఐటి) ప్రోగ్రామర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లిలో పాలేరుమాజీ ఎమ్మెల్యే కందాల విస్తృత పర్యటన

**నూతన వధూవరులను ఆశీర్వదించిన కందాళ - బాధిత కుటుంబాల పరామర్శ**



**నేలకొండపల్లి ఏప్రిల్ 1 మీడియా టుడే**
పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి బుధవారం నేలకొండపల్లి మండలంలో వివిధ కార్యక్రమాల్లో విస్తృతంగా పర్యటించారు. మండలంలోని చెరువుమాదారం గ్రామానికి చెందిన మెట్టెల ఉపేందర్ యాదవ్-నాగమణి కుమార్తె వెంకటసాయి యాదవ్-భవాని వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండలంలోని కొత్త కొత్తూరు గ్రామానికి చెందిన గుగులోతు నాగయ్య- వీరమ్మ కుమార్తె నాగలక్ష్మ- లాలు వివాహ వేడుకకు, నేలకొండపల్లి గ్రామానికి చెందిన పగిడికత్తుల సుధాకర్ పుల్లమ్మ కుమారుడు నాగరాజు- ఊహ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో ఇటీవల ప్రమాదవశాత్తు కిందపడి గాయపడిన బిఆర్ఎస్ పార్టీ మాజీ పట్టణ కార్యదర్శి గొలుసు రవిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనాసాగారం గ్రామానికి చెందిన ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ జోగుపర్తి వీరభద్రయ్యను కలిసి పరామర్శించారు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఎల్లవేళలా అండగా ఉంటానని, అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలన్నారు. సమస్య ఏది వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య, మండల సెక్రెటరీ వెన్నెంబోయిన శ్రీను, నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి శీలం వెంకటలక్ష్మి, తెలంగాణ రాష్ట్ర కార్మిక విభాగం ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షుడు కాసాని నాగేశ్వరరావు. టౌన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మయ్య, తిరుమలాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ కమదన ప్రవీణ్, కోనాయిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ కోటి సైదిరెడ్డి, జిల్లా ఉద్యమకారుడు మరికంటి రేణుబాబు,అనగాని నరసింహారావు,మంగాపురంతండ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ భూక్య సుధాకర్, మైనార్టీ నాయకులు ఎస్కె హుస్సేన్, 7వ వార్డు నెంబర్ లింగం ఎలమంద, మాజీ వార్డు మెంబర్ కొండ కనక ప్రసాద్, సోషల్ మీడియా అధ్యక్షులు మాదాసు ఆదాం, టౌన్ యూత్ నాయకులు గడ్డం గురవయ్య, పి సిద్దు, పి వినయ్, భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌పివి వ్యాక్షన్ను ప్రారంభించిన ఏఎంసి చైర్మన్ బండారు

**మీడియా టుడే మధిర:**
ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14 సంవత్సరాలు నిండిన బాలికలకు హెచ్ పి వి యాక్షన్ కార్యక్రమాన్ని ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు డాక్టర్ ప్రశాంత్ మరియు గ్రామ సర్పంచి బలుసుపాటి జయరాజు సంయుక్తంగా బుధవారం ప్రారంభించారు. అనంతరం బండారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్య, వైద్యరంగం బలోపేతానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందుకు నిదర్శనం ఈ మండలంలోని ఎర్రుపాలెం మండల కేంద్రంలోకూడా 22 కోట్ల రూపాయలతో మరో 50 పడకల హెల్త్ సెంటర్ ని మంజూరు చేసిందని హర్షం వ్యక్తం చేశారు. పేదలకు ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు ఆరోగ్యశ్రీని పెంచారని ప్రతి పేదవాడికి కార్పొరేషన్ వైద్యం అందించే దిశగా ఈ ప్రభుత్వం కృషి చేస్తోందని అందుకు అనుగుణంగా ఉప






ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వైద్య రంగానికి బడ్జెట్లో అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చారని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ వైద్యశాఖను సమర్ధంతంగా నిర్వహిస్తూ ప్రజలకు ఉన్నతమైన సేవలు అందిస్తున్నారని కొనియాడారు. అనంతరం డాక్టర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో హెచ్ పివి యాక్షన్ వేసి సర్టిఫికెట్ అందించారు. ఆయన మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్ రాకుండా ముందస్తు నివారణచర్యలో భాగంగా హెపి వి సమర్ధంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ హోదాలో ఉన్న పలు రాజకీయ ప్రముఖులు, గ్రామస్తులు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కౌన్సిలర్ ను పరామర్శించిన కొండ లక్ష్మణ్



**జగిత్యాల మీడియా టుడే – ఏప్రిల్ 1**

జగిత్యాల బిజెపి పట్టణ అధ్యక్షులు 37 వార్డ్ కౌన్సిలర్ కొక్కు గంగాధర్ గారి యొక్క తల్లిగారు ఇటీవలే స్వర్గస్తులైనరు వారి కుటుంబసభ్యులను కలసి పరామర్శించిన కేఎల్ గ్రూప్ అధినేత కొండ లక్ష్మణ్

## బిఆర్ఎస్ పార్టీ నేలకొండపల్లి టౌన్ మాజీ కార్యదర్శిగొలుసు రవిని, పరామర్శించిన కందాల

**నేలకొండపల్లి ఏప్రిల్ 1 మీడియా టుడే**



నేలకొండపల్లి పట్టణ కమిటీ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ కార్యదర్శి గొలుసు రవిని బుధవారం. పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాల ఉపేందర్ రెడ్డి రవి ఇంటికి వెళ్లిఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకున్నారు .ఈ నందర్భంగా రవికి కందాల ధైర్యం చెప్పారు. అనంతరం అనాసాగరం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఖమ్మం డివిజన్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ జోగుపర్తి వీరభద్రయ్యను ఆయన పరామర్శించారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కందాల వెంట.నేలకొండపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య , నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి , పైనంపల్లి మాజీ సొసైటీ చైర్మన్ నాగబండి శ్రీనివాసరావు, నేలకొండపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ కార్యదర్శి వెన్నంబోయిన శ్రీను, నేలకొండపల్లి టౌన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మయ్య, కార్యదర్శి ఎండి వాజీద్, కోనాయిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ కోటి సైదిరెడ్డి, తిరుమలాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ కామదాన ప్రవీణ్, టి ఆర్ ఎస్ కార్మిక విభాగం జిల్లా మాజీ అధ్యక్షుడు కాసాని నాగేశ్వరరావు. మరికంటి రేణుబాబు, మండల నాయకులు అనగాని నరసింహారావు, ఎస్.కె హుస్సేన్, మంగాపురం గ్రామపంచాయతీ తండా మాజీ సర్పంచ్ భూక్య సుధాకర్, నేలకొండపల్లి గ్రామపంచాయతీ 7వ వార్డు నెంబర్ లింగం ఏల మంద, మాజీ వార్డు నెంబర్ కొండ కనక ప్రసాద్, సోషల్ మీడియా అధ్యక్షులు మాదాసు ఆదాం, టౌన్ యూత్ నాయకులు పి. సిద్దు,పి. వినయ్,బి.భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో వంటల పోటీలు

**పిల్లల పోషకాహారంపై అవగాహన- మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ**



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 01,మీడియా టుడే.**

నర్సంపేట పట్టణంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని మహేశ్వరం అంగన్వాడి కేంద్రంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఐసీడీఎస్ నర్సంపేట ప్రాజెక్ట్, సీడీపీఓ మధురిమ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంగన్వాడి పిల్లల తల్లులతో వంటల పోటీలు, పోషకాహార అవగాహన కార్యక్రమం, ఫుడ్ ఎగ్జిబిషన్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీలు, బాలింతలు మాత్రమే కాకుండా ప్రీ-స్కూల్ పిల్లలకు కూడా ప్రతిరోజూ పాలు అందించే నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని, దీనిని ప్రతి అర్హులైన కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారం అందించడం ద్వారా నేటి చిన్నారులు రేపటి ఆరోగ్యవంతమైన పౌరులుగా తీర్చిదిద్దబడతారని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రాల్లో వంటగదుల పరిశుభ్రత, తాగునీటి శుద్ధి, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అంగన్వాడి సిబ్బందికి సూచించారు.5 ఏళ్ల పిల్లల వరకు పౌష్టికాహారం అందిస్తున్నాం: సీడీపీఓ మధురిమసీడీపీఓ మధురిమ మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీగా నమోదైన దశ నుంచే ప్రారంభించి 5 సంవత్సరాల లోపు పిల్లల వరకు పౌష్టికాహారం అందించడంతో పాటు ఆటపాటల ద్వారా విద్యను కూడా అందిస్తున్నామని తెలిపారు. ప్రతి అంగన్వాడి కేంద్ర పరిధిలో ఉన్న పిల్లలందరూ కేంద్రాలకు వచ్చేలా ఏఎల్ఎంఎస్‌సీ కమిటీ చైర్మన్, సభ్యులు సహకరించాలని కోరారు.ఫుడ్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుందిఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫుడ్ ఎగ్జిబిషన్‌ను మున్సిపల్ చైర్పర్సన్, కౌన్సిలర్లు, సీడీపీఓ పరిశీలించారు. అంగన్వాడి పిల్లల తల్లులు తయారు చేసిన పౌష్టికాహార వంటకాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రతిభ కనబరిచిన తల్లులకు మున్సిపల్ చైర్పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్, సీడీపీఓ మధురిమ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.

**మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ**


కార్యక్రమం అనంతరం 14, 15వ వార్డులకు చెందిన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలు ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల సంతోషం వ్యక్తం చేశారు.పాల్గొన్నవారుఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పారిజాతం, మున్సిపల్ కౌన్సిలర్లు ఏవూరి శ్రీనివాస రెడ్డి, బుస శిరీష రాజు, శ్రీరామోజు రోజారాణి, పొన్నాల మనీష ప్రకాష్, అంగన్వాడి టీచర్లు నల్లా భారతి, రాధ, శిరీష, కవిత, రమ, సజాత, రాణి, అరుణ, సుశీల, పద్మ, కళ్యాణి, అంగన్వాడి పిల్లల తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# జేసీబీపై గూఢనిఘా..!

**రహస్యంగా జీపీఎస్ అమర్చి కదలికలపై కన్నేసిన దుండగులు?**

**కిడ్నాప్, ప్రాణహాని కుట్ర అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు..**






**వరంగల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 01 (మీడియా టుడే):**

నర్సంపేటకు చెందిన ఓర్సు రాజుకు చెందిన జేసీబీ వాహనంపై గుర్తు తెలియని వ్యక్తులు రహస్యంగా జీపీఎస్ ట్రాకింగ్ పరికరం అమర్చి, అతని కదలికలపై నిఘా పెట్టిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘటనపై బాధితుడు సంబంధిత పోలీస్ అధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం, తనకు చెందిన ు+09జు 5626 నంబర్ గల జేసీబీ వాహనం విషయంలో కొంతకాలంగా అనుమానాస్పద పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. తనకు తెలియకుండా వాహనంలో జీపీఎస్ పరికరం అమర్చి, తాను ఎక్కడికి వెళ్తున్నాడు, ఎక్కడ పని చేస్తున్నాడు, ఏ ప్రాంతాల్లో తిరుగుతున్నాడు అనే సమాచారాన్ని కొందరు వ్యక్తులు రహస్యంగా సేకరిస్తున్నారని ఫిర్యాదులో వెల్లడించారు.ఈ వ్యవహారం వెనుక సాధారణ ఉద్దేశం లేదని, తన వాహనాన్ని అడ్డుకోవడం, కిడ్నాప్ చేయడం, దాడి చేయడం లేదా ప్రాణహాని కలిగించేలా కుట్ర పన్నే ప్రయత్నం కావచ్చని బాధితుడు తీవ్ర అనుమానం వ్యక్తం చేశాడు. వాహనంపై నిఘా పెట్టడం వెనుక దురుద్దేశం ఉందని, దీనిని అత్యంత సీరియస్‌గా తీసుకుని పూర్తి స్థాయి విచారణ జరపాలని పోలీసులను కోరాడు.అలాగే, తన వాహనంపై ఇంతకుముందు నుంచే కొందరు వ్యక్తులు అనవసర ఒత్తిళ్లు తీసుకువస్తూ, పనులు చేయనివ్వకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించాడు. సంబంధం లేని వివాదాల్లో తన పేరును లాగుతూ మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయాడు. ఈ పరిణామాల కారణంగా తన జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశాడు.ప్రత్యేకంగా, తనకు తెలియకుండా అమర్చిన జీపీఎస్ పరికరం వెనుక ఉన్న వ్యక్తులను, అలాగే ఆ పరికరంలో వినియోగించిన సిమ్ కార్డు యజమానిని గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు పోలీసులను డిమాండ్ చేశాడు. వాహన ట్రాకింగ్ ద్వారా తనపై దాడి లేదా దుర్మార్గ చర్యలకు పాల్పడే ప్రమాదం ఉందని పేర్కొంటూ, తనకు తక్షణ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశాడు.ఈ మేరకు బాధితుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు అందజేయగా, జీపీఎస్ పరికరాన్ని స్వాధీనం చేసుకుని, పోలీసుల ఆధ్వర్యంలో వాహనం నుంచి బయటకు తీసి, సాంకేతికంగా పరిశీలించి పూర్తి స్థాయి దర్యాప్తు చేపడతామని అధికారులు హామీ ఇచ్చినట్లు సమాచారం. జీపీఎస్ పరికరం ఎలా అమర్చబడింది? అందులో వినియోగించిన సిమ్ ఎవరిది? దాని వెనుక ఉన్న వ్యక్తులు ఎవరన్న దానిపై పోలీసులు ఆరా తీస్తున్నట్లు తెలిసింది.ఈ సంఘటనతో స్థానికంగా వ్యక్తిగత భద్రత, గోప్యత, వాహనాలపై అక్రమ నిఘా వంటి అంశాలపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.

**‘ఈరోజు సామాన్యుడిపై… రేపు వీఐపీలపై?”**

ఈరోజు ఓ సామాన్యుడి వాహనానికే ఇలాంటి రహస్య జీపీఎస్ పరికరాలు అమర్చే పరిస్థితి ఏర్పడితే, రేపు వీఐపీలు, వ్యాపారవేత్తలు, ప్రజాప్రతినిధులు లేదా ఇతరుల వాహనాలపై కూడా ఇలాంటి పరికరాలు అమర్చి, వారి కదలికలను గమనించే ప్రమాదం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది.ఇలాంటి అక్రమ ట్రాకింగ్ పరికరాలను ఉపయోగించి ఎవరు ఎక్కడికి వెళ్తున్నారు, ఏం చేస్తున్నారు అన్న సమాచారాన్ని సేకరించడం మాత్రమే కాకుండా, దాడులు, కిడ్నాప్‌లు, హత్యాయత్నాలు వంటి నేరాలకు కూడా మార్గం సుగమం అయ్యే అవకాశముందని పలువురు అభిప్రాయపడుతున్నారు.అందువల్ల వాహనాలపై రహస్యంగా అమర్చే జీపీఎస్ పరికరాల వ్యవహారంపై పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా పెట్టి, ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అంగన్వాడి కేంద్రంలో పోషకాహార అవగాహన కార్యక్రమం

**చిన్నారుల తల్లులతో వంటల పోటీలు నిర్వహణ**

**రుచికరమైన వంటలు చేసిన తల్లులకు బహుమతులు ప్రదానం**

**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 01,మీడియా టుడే.**

ఖానాపురం మండల కేంద్రంలో అంగన్వాడి కేంద్రంలో పోషకాహారం పై అవగాహన కార్యక్రమం, చిన్నారుల తల్లుల కోసం వంటల ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు అందించే పౌష్టికాహారం, గర్భిణీలు మరియు బాలింతలకు సరైన ఆహారపు అలవాట్లు, ఆరోగ్య పరిరక్షణపై ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల తహశీల్దార్ రమేష్, స్థానిక సర్పంచ్ దాసరి రమేష్, ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది, ఐకెపి సిబ్బంది, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు. చిన్నారుల తల్లులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని పౌష్టిక విలువలు కలిగిన రుచికరమైన వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు.ఈ సందర్భంగా నిర్వహించిన వంటల కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన తల్లులకు ఎంఆర్వో రమేష్, సర్పంచ్ దాసరి రమేష్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.పోషకాహారంతో పాటు ప్రీ-ప్రైమరీ విద్యపై శ్రద్ధ అవసరంఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు అందించే పోషకాహారంతో పాటు ప్రీ-ప్రైమరీ విద్యా కార్యక్రమాలపై కూడా టీచర్లు మరింత శ్రద్ధ చూపాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలు కేవలం ఆహార పంపిణీ కేంద్రాలుగానే కాకుండా, చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదల, మానసిక వికాసం, ప్రాథమిక విద్యాభ్యాసానికి పునాది వేయగల వేదికలుగా మారాలని అన్నారు.అలాగే అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా



ఉంటాయని, అర్హులైన లబ్ధిదారులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు సరైన పోషకాహారం, వైద్య సేవలు, సుఖప్రసవం కోసం ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేరే విధంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధుల పాల్గొనికఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ రమ, ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు పల్నాటి నిర్మల, కందుల రమాదేవి, గుండ్లపెల్లి విజయ్, వేములపల్లి వెంకటప్రసాద్ రావు, చలికంటి మల్లికార్జున్, తోటకూరి సంధ్య, ఎస్‌హెచ్‌ఓ లీల, ఏఎన్ఎం సునీత, సీసీ కరుణ తదితరులు పాల్గొన్నారు.పోషకాహారం, తల్లీ-శిశు ఆరోగ్యం, అంగన్వాడి సేవలపై గ్రామస్థాయిలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో మంచి స్పందన ఏర్పడుతోందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# ముదిరాజ్ సమన్వయ కమిటీ సన్నాహక సమావేశం



హైదరాబాదులో ముదిరాజ్‌కో ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ లిమిటెడ్ కార్యాలయంలో చైర్మన్ శ్రీ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారి అధ్యక్షతన ముదిరాజ్ సమన్వయ కమిటీ సన్నాహక సమావేశం జరిగినది. ముదిరాజులందరిని ఏకతాటిపై తీసుకొచ్చేలా సమన్వయ కమిటీ పనిచేయబోతుందని తీర్మానించడం జరిగినది. ఈ సమావేశం క్రింది తీర్మానాలు చేయడం జరిగింది. ప్రధాన డిమాండ్1) దీజ-ణ నుండి దీజ-ూ లోకి తీసుకురావడానికి సవాళ్లపై చర్చించడం జరిగినది.2)కోకాపేట ముదిరాజ్ భవనాన్ని త్వరలో ముదిరాజ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ట్రస్టు నిర్మాణం చేయాలని తీర్మానం చేయడం జరిగింది.3)ముదిరాజ్ రాష్ట్ర ముఖ్య సంఘ నాయకులు,మేధావులు, రిటైర్డ్ ఉద్యోగస్తులు మరియు రాజకీయ నాయకుల కమిటీలను ఏర్పాటు చేయాలని తీర్మానించినది.4)ముదిరాజులను సామాజిక ఆర్థిక రాజకీయ అణిచివేసే కార్యక్రమాలు జరుగుతున్నాయని వీటిని ఇక ముందు ఉపేక్షించేది లేదని చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారు ప్రకటించారు.5)ఇకముందు గ్రామస్థాయి నుంచి ముదిరాజులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించేందుకు ముందుంటామని ఆయన వివరించారు.ఈ సమావేశంలో సమన్వయ కమిటీ సభ్యులు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్, అందే బాబయ్య ముదిరాజ్, ఉప్పరి నారాయణ ముదిరాజ్, మొరే రోహిత్ ముదిరాజ్, గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, డాక్టర్ రెడ్డబోయిన వినోద్ ముదిరాజ్, భీమా లక్ష్మణ్ ముదిరాజ్, రావుల రాజశేఖర్ ముదిరాజ్, ఆగం పాండు ముదిరాజ్, ఇట్లు మోహన్ రాజు ముదిరాజు, ౣా వెంకటేష్ ముదిరాజ్, పుట్టి రాజు ముదిరాజ్, మాల కనకయ్య ముదిరాజ్, నిజ్జని రమేష్ ముదిరాజ్, సుభాషిని ముదిరాజ్, దీపిక ముదిరాజ్, నూతి చలపతి ముదిరాజ్, చింతల్ శ్రీలత ముదిరాజ్, పిట్టల నగేష్ ముదిరాజ్, ఆంజనేయులు ముదిరాజు తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలపై నిర్లక్ష్యం

## – బీఎస్పీ ఆగ్రహం



**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి, ఏప్రిల్ 1:** చిన్నంబావి మండలంలోని పేద ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్న కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ పథకాల అమలులో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) మండల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.నెలల తరబడి దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు ఇప్పటికీ చెక్కులు అందకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. పైగా తహసీల్దార్ కార్యాలయం నుండి ఎమ్మెల్యే సంతకాల కోసం లబ్ధిదారులనే తిరగబెట్టడం అధికార యంత్రాంగం వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు.ఎన్నిసార్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం చుట్టూ తిరిగినా సంతకాలు లేకపోవడంతో పేద ప్రజలు తీవ్ర నిరాశకు గురవుతున్నారని, ఇది వారి గౌరవాన్ని దెబ్బతీసే చర్య అని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో, చిన్నంబావి మండల కేంద్రానికి విచ్చేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు కి బీఎస్పీ తరఫున గట్టిగా డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులను వెంటనే పరిష్కరించి, లబ్ధిదారులకు చెక్కులు అందేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అధికారుల అలసత్వం కొనసాగితే ప్రజల తరఫున బీఎస్పీ ఉద్యమం చేపట్టేందుకు వెనుకాడదని హెచ్చరించారు.

# ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేసిన సర్పంచ్ వేమూరి సత్యనారాయణ



**మునగాల ఏప్రిల్ 01మీడియా టుడే–:**
మునగాల మండల తహశీల్దార్ కార్యాలయంలో. తహశీల్దార్ సరిత . గ్రామంలో గతంలో. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కు. ఇచ్చిన. భూమిని సర్వే చేపించి. హద్దు రాళ్లను ఏర్పాటు చేసి. ఆక్రమణలకు గురి కాకుండా కాపాడాలని అలాగే. ముస్లిం మతస్తుల కు సంబంధించిన కబరస్థాన్. స్థలాన్ని కూడా సర్వే చేయించి హద్దు రాళ్లను ఏర్పాటు చేయాలని వినతి పత్రం సమర్పించిన. గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ మొదటి వార్డ్ సభ్యులు షేక్ అజీజ్ మియా. ముస్లిం పెద్దలు షేక్ నాగుల్ మీరా. షేక్ మన్సూర్ అలీ.

# మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో అవినీతి పోలీస్ అధికారి



మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని చైతన్యపురి పోలీస్ స్టేషన్‌కు చెందిన అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఏఎస్ఐ) పూసాల బాలయ్య, ఫిర్యాదుదారుడిపై ఉన్న క్రిమినల్ కేసులో సెక్షన్‌ను మార్చడానికి మరియు దాన్ని లోక్ అదాలత్‌లో రాజీ చేయడానికి (అధికారిక మేలు చేయడానికి) గాను, ఫిర్యాదుదారుడి నుండి రూ. 15,000/- లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా ఒఅవినీతి నిరోధక శాఖ అధికారులు, అతన్ని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.ఒకవేళ ఏ ప్రభుత్వ సేవకుడు అయినా లంచం అడిగినట్లయితే ప్రజలు దయచేసి తెలంగాణ ఒఅవినీతినిరోధకశాఖ వారి “టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు డయల్ చేయండి”. అంతే కాకుండా వివిధ సామాజిక మాధ్యమాలయిన “వాట్సాప్ (9440446106), ఫేస్ బుక్ (Telangana ACB), ఎక్స్ (@TelanganaACB) మరియు వెబ్ సైట్ (acb.telangana.gov.in ) ద్వారా కూడా తెలంగాణ ఒఅనిశా ను సంప్రదించవచ్చును. “ఫిర్యాదుధారుల / బాధితుల వివరములు గోప్యంగా ఉంచబడును.

# గూడెం గ్రామంలో ఆరోగ్య పోషణ దినోత్సవం

## వి.హెచ్.ఎన్.డి కింద పౌష్టిక ఆహారం పంపిణీ

**మీడియా టుడే న్యూస్ ఏప్రిల్ 01, చిన్నంబావి మండలం**




చిన్నంబావి మండలంలోని గూడెం గ్రామంలో అంగన్వాడి కేంద్రం లో గ్రామ ఆరోగ్య పోషణ దినోత్సవం వి.హెచ్. ఎన్.డి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి లెవెల్ మానిటరింగ్ అండ్ సపోర్ట్ కమిటీ సమావేశం కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ పౌష్టిక ఆహారం పంపిణీ చేశారు. అలాగే ఆరోగ్యానికి సంబంధించిన సూచనలు, సలహాలు అందించారు.అంగన్వాడి టీచర్ పార్వతమ్మ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం అవసరాన్ని వివరించారు. గ్రామ సర్పంచ్ కొత్త వెంకటరెడ్డి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ప్రతి నెల హాస్పిటల్‌లో తనిఖీలు చేయించుకోవాలని, అంగన్వాడీ ద్వారా అందించే పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శోభ, యూపీఎస్ స్కూల్ హెడ్మాస్టర్ నరేందర్, గ్రామపంచాయతీ సెక్రటరీ విక్రమ్ యాదవ్, అంగన్వాడీ టీచర్ పార్వతమ్మ, ఆశా వర్కర్లు యశోద బాయి, రామచంద్రమ్మ, గ్రామస్తులు ఫాతిమా, నారాయణ, బాలస్వామి, కుమ్మరి నరసింహ, లక్ష్మి, కురుమూర్తి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నాలుగు లేబర్ కోడ్ల అమలు ఉపసంహరించుకోవాలి

**తెలంగాణ అసెంబ్లీలో అమలు చేయబోమని తీర్మానం చేయాలని డిమాండ్**

**ఆర్డీవో కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలతో కార్మిక సంఘాల నిరసన**


**ఏప్రిల్ 1ను ‘బ్లాక్ డే’గా పాటించిన ట్రేడ్ యూనియన్లు**




**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 01 (మీడియా టుడే.**
దేశవ్యాప్తంగా అమలులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్న నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా నర్సంపేటలో బుధవారం ఆల్ ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏప్రిల్ 1ను ‘బ్లాక్ డే’గా పాటిస్తూ, నర్సంపేట ఆర్డీవో కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాన్ని AITUC, CITU, BRTU, AIFTU NEW, IFTU సంయుక్తంగా నిర్వహించాయి. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను బలహీనపరిచే విధంగా తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్లను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకూడదని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో స్పష్టమైన తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని నాయకులు డిమాండ్ చేశారు.కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాల సవరణలు: నాయకులుఈ సందర్భంగా AIFTU న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మొడెం మల్లేశం, BRTU జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, AITUC జిల్లా కార్యదర్శి జి. మునీశ్వర్, జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, డివిజన్ కార్యదర్శి మాసూబ్, పట్టణ కార్యదర్శి కందికొండ రాజు మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బహుళజాతి కంపెనీలు, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరించిందని తీవ్రంగా విమర్శించారు.భారతదేశంలో కార్మిక చట్టాలు బలంగా ఉండటం వల్ల పెట్టుబడిదారులు, కార్పొరేట్ సంస్థలు కార్మికులను సులభంగా దోపిడీ చేయలేకపోతున్నాయని, అందుకే ఆ చట్టాలను బలహీనపరచే కుట్రలో భాగంగానే ఈ లేబర్ కోడ్లను తీసుకువస్తున్నారని ఆరోపించారు. కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, పని గంటలు, వేతనాలు, సంఘటిత పోరాట హక్కులపై ఈ కొత్త కోడ్లు తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.కార్మిక వ్యతిరేక చర్యలపై బ్లాక్ డేఏప్రిల్ 1 నుంచి దేశవ్యాప్తంగా ఈ చట్టాలను అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతున్న నేపథ్యంలో, ఈ రోజును లి“కార్మిక విద్రోహ దినం”గా, లి“బ్లాక్ డే”లిలిగా పాటిస్తున్నామని నాయకులు తెలిపారు. కార్మికుల హక్కులను హరించే విధానాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని స్పష్టం చేశారు.ఇతర రాష్ట్రాల మాదిరిగా తెలంగాణ కూడా తీర్మానం చేయాలిపశ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడు రాష్ట్రాల మాదిరిగానే, తెలంగాణ ప్రభుత్వం కూడా నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పక్షాన నిలబడి, కార్పొరేట్ అనుకూల విధానాలను తిరస్కరించాలని కోరారు.పాల్గొన్న నాయకులుఈ నిరసన కార్యక్రమంలో బిఆర్టియూ జిల్లా నాయకులు పాలడుగుల రమేష్, పోతరాజు కుమారస్వామి, ఘా×ఖీఖ న్యూ నాయకులు రమేష్, ఘా×ఖజ నాయకులు నాగులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా చెక్కుల పంపిణీ

## ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్. మీడియా టుడే, ఏప్రిల్ 01**
అవకతవకలకు ఏమాత్రం అవకాశం లేకుండా చెక్కుల పంపిణీలో పారదర్శకత పాటిస్తున్నామని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. బుధవారం బెజ్జంకి మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మండలానికి చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ చెక్కుల పంపిణీలో తొలి దినాల్లో ఎదురైన సమస్యలను దృష్టిలో పెట్టుకొని పారదర్శకంగా పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇక ముందు అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయాలతో పేద ప్రజలు సంతోషంగా ఉన్నారని, మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు.ఇంతకు ముందు నూతనంగా నిర్మించిన నమూనా ఇందిరమ్మ ఇంటికి ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమం ఎంపీడీవో కే ప్రవీణ్, తహసిల్దార్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ చిలివేరు శ్రీనివాస్ రెడ్డి, టెంపుల్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, పార్టీ నాయకులు బైర సంతోష్, గూడెల్లి శ్రీకాంత్, మల్లికార్జున్, శ్రావణ్ కుమార్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, పులి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీకి గుడ్ బై - టీఆర్పీపార్టీ జై జై

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ . మీడియా టుడే , ఏప్రిల్ 01**
: సిరిసిల్ల జిల్లా భారతీయ జనతా పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు బుధవారం టీఆర్పీ పార్టీలో చేరారు. టీఆర్పీ జిల్లా అధ్యక్షులు దండు వినోద్ ఆధ్వర్యంలో టీఆర్పీ పార్టీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కండువా కప్పి పార్టీ లోకి స్వాగతించారు పార్టీలో చేరిన నాయకులు బీజేపీ సీనియర్ నాయకులు గుండ శ్రీకాంత్,అమరగొండ అజయ్,ఇమ్మడిశెట్టి వినోద్,మహేష్ ఉన్నారు పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి మరియు బీసీ రాజ్యాధికార స్థాపన కొరకు టీఆర్పీ కట్టుబడి ఉందని మల్లన్న తెలిపారు ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసే నాయకులకు టీఆర్పీలోకి ఎప్పుడూ స్వాగతం ఉంటుందని స్పష్టం చేశారు.ఈ చేరికలతో



సిరిసిల్ల జిల్లాలో టీఆర్పీ మరింత బలపడిందని, రాబోయే రోజుల్లో పార్టీ ప్రభావం మరింత పెరుగుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మహిళా సర్పంచ్‌ను కులం పేరుతో దూషించిన వ్యక్తిపై అట్రాసిటీ కేసు


**మద్యం మత్తులో అసభ్య ప్రవర్తన - గీసుగొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు**

**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 01, (మీడియా టుడే )**
గీసుగొండ మండలం ఎలుకుర్తి గ్రామంలో మహిళా సర్పంచ్‌ను కులం పేరుతో దూషించి, బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు గీసుగొండ పోలీసులు తెలిపారు.పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఎలుకుర్తి గ్రామానికి చెందిన మంద రమ (35), గ్రామపంచాయతీ సిబ్బందిగా విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం ఆమె, తోటి గ్రామపంచాయతీ సిబ్బంది పులి సునీతతో కలిసి గ్రామపంచాయతీ నర్సరీ పనుల నిమిత్తం వెళు ్తండగా, అదే గ్రామానికి చెందిన దుమాల రాజు (36) మద్యం మత్తులో ఆమె వెంటపడుతూ అసభ్యకరంగా ప్రవర్తించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు .అనంతరం ఫిర్యాదురాలు గ్రామపంచాయతీ నర్సరీ వద్దకు వెళ్లగా, అక్కడ ఉన్న ఎలుకుర్తి గ్రామ సర్పంచ్ దివ్యభారతి మరియు ఆమె భర్త రమేష్ నిందితుడిని సముదాయించి అక్కడి నుంచి పంపించే ప్రయత్నం చేసినట్లు సమాచారం. అయితే, ఈ క్రమంలో నిందితుడు సర్పంచ్ దివ్యభారతిని కులం పేరుతో దూషిస్తూ, దుర్భాషలాడి, బెదిరింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి.ఫిర్యాదురాలు మంద రమ ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదు మేరకు, నిందితుడు దుమాల రాజుపై సంబంధిత సెక్షన్ల కింద ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు కొనసాగుతోందని, చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు.

# ప్రజలకు భారం కానున్న ‘మీ సేవ’

## -రెండు రోజులు నిలిచిపోనున్న సేవలు

**రాయికల్-మీడియా టుడే- ఏప్రిల్ 1:**
మీ సేవ చార్జీలు ప్రజలకు మరింత భారం కానున్నాయి. పెంచిన చార్జీలు ప్రభుత్వం అమోదించడంతో మీ సేవ చార్జీలు అమలు లోకి వచ్చాయి. దాదాపు రెట్టింపుగా చార్జీలు పెంచారు. పెరిగిన చార్జీలు సర్వర్ అప్డేట్ చేసేందుకు ఏప్రిల్ 3వ తేది రాత్రి 8 గంటల నుంచి 5వ తేది రాత్రి 8 గంటల సేవలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు.



Government of Telangana
OFFICE OF THE COMMISSIONER ESD (MeeSeva) :: ITE & C Department

MeeSeva Centre ID:______ District:______ Owner Name:______ Contact No:______

Revised User Charges for MeeSeva Services Effective from 01.04.2026
( as per GO.Ms.No:______, Dated:______).

For Category - B services : ₹ 80 /-
Some of the Top Category - B services:

| S.N | Service Name | User Charges (₹) | SLA Time |
|---|---|---|---|
| 1 | Income Certificate | 80 | 7 Working Days |
| 2 | Community Certificate | 80 | 30 Working Days |
| 3 | Residence Certificate | 80 | 7 Working Days |
| 4 | Application for New Food Security Card | 80 | Not Fixed by Dept |
| 5 | Corrections in Food Security Card | 80 | Not Fixed by Dept |
| 6 | OBC Certificate | 80 | 30 Working Days |
| 7 | Late Registration of Birth/Death | 80 | 60 Working Days |
| 8 | Electricity New Connection | 80 | Not Fixed by Dept |
| 9 | Family Membership Certificate | 80 | 30 Working Days |
| 10 | EWS Certificate | 80 | 7 Working Days |
| 11 | Creamy / Non-Creamy Layer Application | 80 | 30 Working Days |
| 12 | Economically Weaker Sections (EWS) | 80 | 7 Working Days |
| 13 | Creamy - Non Creamy Layer Application | 80 | 7 Working Days |
| 14 | Bhu Bharati eKYC Service | 80 | Instant |
| 15 | EBC Certificate | 80 | 7 Working Days |

For Category - A services : User Charges: ₹ 62 /-
Some of the Top Category - A services:

| S.N | Service Name | User Charges(₹) | SLA Time |
|---|---|---|---|
| 1 | Re-Issuance of Certificates | 62 | Instant |
| 2 | Encumbrance Certificate (EC) | 62 | 1 Working Day |
| 3 | Birth Certificate print | 62 | Instant |

Some of the Top Bill Payment services

| S.N | Service Name | | User Charges (₹) | SLA Time |
|---|---|---|---|---|
| 1 | ePass Biometric Authentication | | 35 | Instant |
| 2 | Farmer Registration Telangana | | 18 | Instant |
| 3 | Court Case Intimation eKYC | | 62 | Instant |
| 4 | Quarterly Tax Payment | | 62 | Instant |
| 5 | RTA DL FEE PAYMENT | | 62 | Instant |
| 6 | LLR SLOT BOOKING | | 62 | Instant |
| 7 | TGSPDCL/TGNPDCL Bill Payments | Upto 200 | 4 | Instant |
| | | 201 - 1000 | 9 | |
| | | 1001 - 2500 | 18 | |
| | | above - 2500 | 44 | |

Note: Rs.2.50 per page of scanning / printing after first 4 pages
If anyone charges more than the above mentioned fixed charges, please raise a complaint: @ 1100/18004251110 meesevasupport@telangana.gov.in

ఇప్పటి వరకు మీ సేవ దరఖాస్తులు ఎ, బి కేటగిరిలుగా విభజించారు. ఈ రెండు కేటగిరిలలో చార్జీలు పెంచారు. కేటగిరి ఎ కింద వచ్చే దరఖాస్తులకు ఇది వరకు రూ. 35 యూజర్ ఛార్జి కాగా.. పెంచిన రేటు ప్రకారం రూ. 62 కానుంది. కేటాగిరి బి క్రింద వచ్చే దరఖాస్తులకు ఇప్పటి వరకు రూ. 45 ఉండగా... పెంచిన రేటు ప్రకారం రూ. 80 చెలించాల్సి ఉంటుంది. యూజరు చార్జీలు రెట్టింపు కావడంతో పేద ప్రజలకు భారం కానుంది. ఇప్పటికి ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం లాంటి పథకాలు అందిస్తున్న ప్రభుత్వం పెరిగిన మీ సేవ యూజర్ చార్జీలు తగ్గించాలని ప్రజలు కోరుతున్నారు.

## హోటల్ లలో తినే భోజనప్రియులారా
# ఆరగించే ముందు కాస్త ఆలోచించుకోండి




**ఉమ్మడి మెదక్ ఏప్రిల్ 01:**
మహానగరంలో 'కుళ్ళినమాంసం' దందా..హైదరాబాద్‌లోని మంగళ్‌హాట్ పరిధిలో పోలీసులు, టాస్క్ ఫోర్స్ , జీహెచ్ఎంసీ అధికారులు నిర్వహించిన సంయుక్త దాడుల్లో వెలుగుచూసిన వాస్తవాలు నగరవాసులను ఉలిక్కిపడేలా చేశాయి. మొహమ్మద్ అఫ్రోజ్ అనే వ్యక్తి "ఉర్ శ్ర్గీ వాష్ట్రవవజూ ాాఅస +శ్ఫ్ వాటటుఖ్రీం" పేరుతో నిర్వహిస్తున్న వ్యాపారం వెనుక ఉన్న నిజాలు బయటపడ్డాయి.

**మోసపూరిత విక్రయాల తీరు..**
ఢిల్లీ, జమ్మూకాశ్మీర్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి అత్యంత తక్కువ ధరకు పాడైపోయిన గొర్రె, మేక అవయవాలను (లివర్, కిడ్నీ వంటివి) అఫ్రోజ్ తెప్పించేవాడు. వీటిని నెలల తరబడి డీప్ ఫ్రీజర్లలో, పాడైపోయిన నీరు ఉన్న ప్లాస్టిక్ టబ్బుల్లో నిల్వ చేసేవారు. దుర్వాసన రాకుండా రసాయనాలను వాడుతూ, ప్రజలకు అది తాజామాంసం అని నమ్మబలికి విక్రయించేవారు. తాజాదాడిలో ఏకంగా 14 టన్నుల కుళ్ళిన మాంసాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

**ప్రముఖ హోటళ్లకు సరఫరా..**
కేవలం చిన్న..చిన్న దుకాణాలకే కాకుండా, హైదరాబాద్‌లోని కొన్ని పేరుమోసిన హోటళ్లకు కూడా ఈ..మాంసం సరఫరా అయినట్లు విచారణలో తేలింది. మనం ఎంతో ఇష్టంగా తినే బిర్యానీలు, ఇతర మాంసాహార వంటకాల్లో ఈ కుళ్ళిన మాంసమే వాడుతున్నారన్న వార్త ప్రజలను భయాందోళనలకు గురిచేస్తోంది.

**పదే పదే అదే తప్పు..**
విచారణలో మరో సంచలన విషయం ఏంటంటే.. ఇదే వ్యక్తిపై గడిచిన మార్చి 10వ తేదీనే జీహెచ్ఎంసీ జరిమానా విధించింది. అయినప్పటికీ బుద్ధి మార్చుకోకుండా.. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతూ మళ్లీ అదే దందా కొనసాగించాడు. ప్రస్తుతం నిందితుడు పరారీలో ఉండగా, పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. డబ్బు పిచ్చితో మనుషుల ప్రాణాలను బలితీసుకునే ఇలాంటి కసాయిలపై కేవలం జరిమానాలతో సరిపెట్టకూడదు. కఠినమైన శిక్షలు పడితేనే సామాన్యుడి ప్లేటులోకి వచ్చే ఆహారం సురక్షితంగా ఉంటుంది. తినే ఆహారం విషయంలో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

# 20 వార్డుల్లో గ్రామసభ (వార్డు సభ)నిర్వహణ

**ఉమ్మడి మెదక్ ఏప్రిల్ 01:**
దుబ్బాక మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో గురువారం రోజున ఉదయం 10 గంటల నుంచి 11:30 వరకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సభ(వార్డు సభ)ను నిర్వహిస్తున్నట్టు దుబ్బాక మున్సిపల్ కమిషనర్ కె. రమేష్ కుమార్ తెలిపారు.బుధవారం మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లతో గ్రామసభ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించి, మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవడంతో పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందించడం, ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గ్రామ సభలో భాగంగా ముందుగా తెలంగాణ తల్లి గీతాలాపనతో పాటు సీఎం సందేశము , ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, నూతనంగా తీసుకువచ్చిన పథకాలను తెలియజేయడం జరుగుతుందన్నారు. దానితోపాటు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రజల నుంచి నూతనంగా దరఖాస్తులను




తీసుకుంటామన్నారు. వార్డు ప్రజలు, ప్రజాప్రతినిధులు గ్రామసభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పురపాలిక మేనేజర్ శ్రీనివాస్, సీనియర్ అకౌంటెంట్ అనిల్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్లు, పుర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బెంగళూర్‌లో తెలంగాణ సాఫ్ట్‌వేర్ దంపతుల ఆత్మహత్య
## AI అసలు కారణం..!!

**ఉమ్మడి మెదక్ ఏప్రిల్ 01:**
బెంగళూర్‌లో తెలంగాణకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు జంట ఆత్మహత్య కన్నీటిని తెప్పిస్తోంది. ఘటన జరిగిన రెండు రోజుల తర్వాత సంఘటనకు కారణాలు తెలుస్తున్నాయి. ఉద్యోగం పోవడం కారణమని తెలిసింది. తెలంగాణకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ బాను చంద్రరెడ్డి(32) సోమవారం తన అపార్ట్మెంట్‌లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనను చూసిన ఐబీఎంతో పనిచేస్తున్న ఆయన భార్య బీబీ షాజియా సిరాజ్ 17వ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ జంట ఆత్మహత్యల్లో కన్నీటి నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. అమెరికాలో ఉద్యోగం కోల్పోయిన తర్వాత బాను చంద్ర రెడ్డి బెంగళూర్‌లో ఉద్యోగం కోసం ఏడాదిగా తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని దర్యాప్తులో తేలింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) కారణంగా ఉద్యోగం కోల్పోయానని, దీని వల్ల ఆదాయం లేకుండా పోయిందని ఆయన మనోవేదకు గురవుతున్నట్లు తేలింది. చాలా కాలంగా ఉద్యోగం లేకపోవడం, ఆర్థిక ఇబ్బందులు పెరిగిపోవడం వల్ల బానుచంద్రరెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడు. దీనికి తోడు మతాంతర వివాహం చేసుకోవడం వల్ల కుటుంబ మద్దతు లేకపోవడం కూడా మానసికంగా కుంగదీసింది. తెలంగాణలో బలమైన రాజకీయ సంబంధాలు ఉన్న అతడి తండ్రి వివాహాన్ని



వ్యతిరేకించడంతో కుటుంబంతో సంబంధాలు దెబ్బతిన్నాయి. కుటుంబం నుంచి మద్దతు కరువై, ఉద్యోగం లేకపోవడం వంటి సవాళ్లను ఎదుర్కొన్నారు. తన ఆత్మహత్యకు తన భార్యను నిందించొద్దని రాసిన సూసైట్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. భర్త ఆత్మహత్య చేసుకోవడం చూసి తట్టుకోలేని షాజియా కూడా సూసైడ్ చేసుకుంది.

# గౌరవ డాక్టరేట్ మరియు అంబేద్కర్ పూలే ఇంటర్నేషనల్ అవార్డుల కొరకు దరఖాస్తుల ఆహ్వానం డా.కాయితి శంకర్ రాష్ట్ర కోఆర్డినేటర్

**వరంగల్ ఏప్రిల్ 01:**
సమాజంలో వివిధ రంగాలలో అత్యుత్తమ సేవలు అందించిన వారికి 2026 సంవత్సరంకుగాను లూసియాన యూనివర్సిటీ (అమెరికా) గౌరవ డాక్టరేట్ మరియు అంబేద్కర్ పూలే ఇంటర్నేషనల్ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అవార్డు సెలక్షన్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కాయితి శంకర్ బుధవారం వరంగల్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారికి సామాజిక సేవలు చేసిన వారికి ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు కళా రంగం,కరాటే, యోగా బ్యూటిషన్, జర్నలిజం పొలిటిషన్ ,మరియు వివిధ రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి వారికి గౌరవ డాక్టర్ మరియు అంబేద్కర్ ,పూలే ఇంటర్నేషనల్ మరియు జనరల్ అవార్డులు ప్రధానం చేయడం జరుగుతుంది సెలక్షన్ అయినవారికి ఈనెల 19వ తేదీన మహారాష్ట్ర పూణేలో అవార్డు ప్రదానం చేయబడుతుంది దరఖాస్తు చేసుకునే వారు ఈ నెల 10వ తేదీ వరకు 9491322556 నెంబర్




కు వాట్సాప్ ద్వారా దరఖాస్తు పంపించగలరు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ జట్టి రవికుమార్ కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ కొంపల్లి సాగర్ మాధారపు విజయ్, రడపాక అరుణ్,మాధారపు సృజన్ , తాటికాయల చందు తదితరులు పాల్గొన్నారు

# గవర్నర్ మీడియా కార్యదర్శి ని మర్యాద పూర్వకంగా కలిసిన టీఆర్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు దండు వినోద్



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ . మీడియా టుడే , ఏప్రిల్ 01**
తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దండు వినోద్ . రాజన్న సిరిసిల్ల జిల్లా ముద్దుబిడ్డ కోనరావుపేట మండలం కొలనూరు గ్రామానికి చెందిన మామిండ్ల దశరథం ఇటీవలతెలంగాణ రాష్ట్ర గవర్నర్ కు మీడియా కార్యదర్శిగా నియమాకమైన సందర్భంగా మర్యాదపూర్వకంగా గవర్నర్ అధికారిక నివాసం అయిన లోక్ భవన్ లో కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమరగొండ అజయ్ గుండా శ్రీకాంత్ ఇమ్మడిశెట్టి వినోద్ పాల్గొన్నారు.

# స్వాములపైకి దూసుకెళ్లిన ఆటో -ఆరుగురికి గాయాలు



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 1:**
రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామ శివారులో బుధవారం రాత్రి హనుమాన్ దీక్షా పరులపైకి ఆటో దూసుకెళ్లగా ఆరుగురికి గాయాలు అయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖానాపూర్ నుండి కాలినడకన హనుమాన్ దీక్ష స్వాములు కొండగట్టు వెళ్తుండగా...అల్లీపూర్ గ్రామ శివారులో రాజనగర్ గ్రామానికి చెందిన భారతపు మల్లయ్య పాల ఆటోతో వెనుక నుండి ఢీకొట్టగా...ఆరుగురికి గాయాలు అయ్యాయి. గాయాలైన వారిని జగిత్యాల ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై సుధీర్ రావు బాధితుల నుండి ఫిర్యాదు స్వీకరించి అన్ సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు.

# ట్యాంక్ బండ్ శివకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్థిక సహాయం



ట్యాంక్‌బండ్‌పై ఎంతో మంది ప్రాణాలను కాపాడిన శివకు ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఆర్థిక సహాయంతో పాటు ట్యాంక్‌బండ్ శివ కుమారుడు వేణుమాధవ్‌కు హోం గార్డు ఉద్యోగం ఇస్తూ అందుకు సంబంధించిన నియామకపత్రాన్ని అందజేశారు.ప్రమాదవశాత్తు, లేదా ఇతరత్రా హుస్సేన్ సాగర్ (ట్యాంక్ బండ్) లో పడిన ఎంతోమంది ప్రాణాలను శివ కాపాడారు. అయితే, కుటుంబ పోషణ భారమై శివ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలియడంతో ముఖ్యమంత్రి గారు స్పందించారు.శివకు అవసరమైన సహాయం అందించాలని కొద్ది రోజుల కిందట ముఖ్యమంత్రి గారు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు అధికారులు పలు చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలోనే శివ కుటుంబం ముఖ్యమంత్రి గారిని కలిశారు.ఉపాధి కోసం ట్యాంక్‌బండ్ సమీపంలో ఒక స్విమ్మింగ్ పూల్ నిర్మించి ఇవ్వాలని ఈ సందర్భంగా శివ కోరడంతో ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి గారు అధికారులను ఆదేశించారు. అలాగే శివ కుటుంబానికి డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయాలని ఆదేశించారు. సహృదయంతో స్పందించడమే కాకుండా ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా సాయం అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ట్యాంక్‌బండ్ శివ కుటుంబ సభ్యులు అన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103